www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
07.03.2024
సంపుటి:2 సంచిక:143

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# మా ప్రభుత్వాన్ని టచ్ చేస్తే.. పండబెట్టి తొక్కుతాం..

## పేగులు మెడలేసుకుని ఊరేగుతం..

- మానవ బాంబులై.. అగ్గి కురిపిస్తం..
- తలుపులు మూసి ప్రధానికి వినతి పత్రం ఇయ్యలే..
- నిండు సభలో తెలంగాణ అభివృద్ధికి నిధులడిగా..
- మోడీ స్పందించకుంటే చాకిరేవుపై ఉతుకుతా..
- ఇందిరమ్మ రాజ్యమొస్తే ఆర్నెల్లు ఉండనీయరట?
- 2034 వరకు కాంగ్రెస్‌దే అధికారం.. 'ఇది నా ఆన'
- పాలమూరులో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ నేతల కామెంట్లపై ఉద్వేగభరిత ప్రసంగం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. "పదవులు కాదు కార్యకర్తలే శాశ్వతమని ఎప్పుడూ నేతలకు చెబుతూ ఉంటా. సామాన్య కార్యకర్త నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించా. ప్రధాని మోదీకి వినతిపత్రం ఇస్తే కొందరు విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా నాపై ఉంది. ఘర్షణ వైఖరి ప్రభుత్వాల మధ్య ఉండొద్దనే వినతిపత్రం ఇచ్చాం. అడిగిన పనులు చేయకపోతే చాకిరేవు పెడతాం. తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి మరీ కేంద్రంపై పోరాటం చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావును చూస్తే.. బీఆర్ఎస్ 'బిల్లా రంగా సమితి' అనిపిస్తుంది. పాలమూరు ప్రజలు ఇచ్చిన అండతో దేశంలోని మోదీ, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతా. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా."అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే తనకు ఏదీ ముఖ్యం కాదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అతిథి ఇంటికి వచ్చినప్పుడు మర్యాద ఇవ్వడం మన సంస్కారం అని తాను నమ్ముతానని రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాను తలుపులు మూసి కడుపులో తల పెట్టలేదని.. చెవులో గుసగుస పెట్టలేదని.. అందరి ముందే బాజాప్తా

..మిగతా 2 లో

## 'రైతు నేస్తం' ప్రారంభం

- అన్నదాతలకు వీడియో కాన్ఫరెన్స్ సేవలు
- ఆన్‌లైన్ వేదికగా సాగుబడి శిక్షణలు
- వ్యవసాయ నిపుణలతో మాట్లాడే అవకాశం
- రైతులంతా తప్పక వినియోగించుకోవాలి
- ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



..మిగతా 2 లో





## రష్యా – ఉక్రెయిన్ వార్ లో

# హైదరాబాదీ మృతి

- జాబ్ పేరుతో దుబాయ్ ఏజెంట్ మోసం..
- అక్రమార్కుల ధనదాహానికి యువత బలి
- ప్రమాద పరిస్థితుల్లో 20 మంది భారత్ యువకులు

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం.. ఆ రెండు దేశాల పౌరులు, సైనికులను మాత్రమే కాదు.. అమాయక యువత ప్రాణాలు కూడా తీస్తోంది. ఉద్యోగం పేరుతో కొందరు ఏజెంట్లు అమాయక యువకులను యుద్ధంలో దింపి ప్రాణాల పోవడానికి కారణమవుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో యువకులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఓ హైదరాబాద్ యువకుడు చనిపోవడం కలిచివేస్తోంది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ఒక పోస్ట్ లో హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అస్ఫాన్ మరణాన్ని ధృవీకరించింది. కానీ దానికి గల కారణాలను వెల్లడించలేదు. ఇక అతను ఆ దేశంలో ఏం చేస్తున్నాడో క్లారిటీ ఇవ్వలేదు. 'మహమ్మద్ అస్ఫాన్

..మిగతా 2 లో

# దేశమంతా.. సందేశ్ ఖాలీ తుఫాన్

- టీఎంసీ ప్రభుత్వంపై మహిళలు ఆగ్రహంగా ఉన్నారు
- బెంగాల్ ప్రజలు బయటకు వచ్చారు
- ప్రధాని నరేంద్రమోడీ

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**




టీఎంసీ ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ మహిళలు ఆగ్రహంతో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. సందేశ్ ఖాలీ లో మొదలైన తుపాను అక్కడే ఆగిపోదని, రాష్ట్రం నలుమూలలకు చేరుతుందని హెచ్చరించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్ ప్రాంతంలో నారీశక్తి వందన్ అభినందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కొద్దిరోజులుగా బెంగాల్‌లో సందేశ్‌ఖాలీ ప్రాంతం వార్తల్లో నిలుస్తోంది. సస్పెన్షన్ ఎదుర్కొంటోన్న టీఎంసీ నేత షాజహాన్ షేక్ స్థానికుల నుంచి భూములను లాక్కోవడం, ఇవ్వనిపక్షంలో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఆ అకృత్యాలపై అక్కడి మహిళలు రోడ్డెక్కిన సంగతి తెలిసిందే. ఆ వ్యక్తిని రక్షించడానికి బెంగాల్ ప్రభుత్వం తన శక్తినంతా ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు. "ఈసారి ఎన్డీయే 400 స్థానాలు గెలుచుకుంటుంది. ఇండియా కూటమిలో ఇప్పటికే వణుకు మొదలైంది. అందుకే నన్ను నిందించడం మొదలుపెట్టారు. నాకు

..మిగతా 2 లో



# కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు
- కాంగ్రెస్13 నుంచి 14 స్థానాల్లో గెలుస్తుంది..
- కేసీఆర్‌కు దిక్కులేక ఆర్ఎస్పీ కాళ్లు పట్టుకున్నడు
- ఆర్ అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- లక్ష్మీనారసింహుడిని దర్శించుకున్న మంత్రి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌రెడ్డి, బీర్ల అయిలయ్యలతో కలిసి యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భువనగిరిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కాంగ్రెస్‌ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని చెప్పారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందిస్తున్నామన్నారు. గ్రూప్ 1, డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చామని.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు

..మిగతా 2 లో

# రేవంత్.. తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టుపెడతావా?

- తెలంగాణ మోడల్‌కు.. గుజరాత్ మోడల్‌కు పోలికేంటి?
- గోద్రా అల్లర్ల మోడల్ కావాలా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డికి అసలు ఆత్మగౌరవమే లేదని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు.. తెలంగాణపై గౌరవం అంతకన్నా లేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ సోయి లేనోడు సీఎం కావడం మన ఖర్మ అని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవం విలువ తెలవనోడు సీఎంగా ఉండటం మన దౌర్భాగ్యం అని విమర్శించారు. నా తెలంగాణ దేనినైనా సహిస్తుంది కానీ.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే మాత్రం ఊరుకోదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మోదీ సాక్షిగా తెలంగాణ ఆత్మగౌరవంపై రేవంత్ దాడి చేస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. గోల్ మాల్ గుజరాత్ మోడల్‌కు, గోల్డెన్ తెలంగాణ మోడల్‌తో పోలికెక్కడిది..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఘనమైన "గంగా జెమునా తెహజీబ్ మోడల్" కన్నా.. మతం పేరిట చిచ్చు పెట్టే "గోద్రా అల్లర్ల మోడల్" నీకు నచ్చిందా..? అని నిలదీశారు. నిన్న మొన్నటి దాకా గుజరాత్ మోడల్‌పై నిప్పులు చెరిగిన రేవంత్.. ఇవాళ ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే.. ఆయన గురించి గొప్పలు మాట్లాడుతున్నారు. ఇదేం నీతి.. ఇదేం రీతి.. రేవంత్' అంటూ కేటీఆర్ దుయ్యబట్టారు.



# కాంగ్రెస్‌లోకి కోనప్ప!

- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ.. పార్టీ మార్పుపై మంతనాలు
- ఆర్ఎస్పీ ఎఫెక్ట్ అంటూ విమర్శలు.. ఈ నెల 15 లోగా 'హస్తం' గూటికి చేరే ఛాన్స్?

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడగా.. ఇప్పుడు మరో కీలక నేత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. తన ఓటమికి ప్రవీణ్ కుమార్ కూడా కారణమనే భావన కోనప్పలో ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ తనతో కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా పొత్తు నిర్ణయం తీసుకున్నారని అసంతృప్తితో ఉన్నారు. బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కోనేరు కోనప్ప భేటీ అయ్యారు . మంగళవారం తన అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప.. నేరుగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇవాళో రేపో పార్టీకి రాజీనామా చేయాలని కోనప్ప భావిస్తున్నారని తెలుస్తోంది. అనంతరం ఈ నెల 12న లేదా 15 న కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారని కొంత మంది ఆయన అనుచరులు చెప్తున్నారు. కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీని వీడటానికి ప్రధాన కారణం

..మిగతా 2 లో

# 'ఎల్ఆర్ఎస్' పై బీఆర్ఎస్ పోరుబాట

## కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై నేతల ఫైర్

- రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళన
- ఫ్రీగా ఎల్ఆర్ఎస్ చేసే వరుకు ఉద్యమమే..
- ప్రతిపక్ష బీఆర్ఎస్‌నేతల హెచ్చరిక
- నిరసనల్లో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

'ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఫ్రీగా రెగ్యులరైజ్‌చేస్తాం' అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అని ఉపన్యాసాలిచ్చిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు

..మిగతా 2 లో

# గ్రూప్స్‌పరీక్షల తేదీలు ఖరారు

- అక్టోబర్– 1 నుంచి గ్రూప్–1 మెయిన్స్..
- ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 ఎగ్జామ్స్
- నవంబర్17, 18 తేదీల్లో గ్రూప్–3..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ గ్రూప్- 1 పోస్టుల భర్తీకి పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. టీఎస్పీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో ప్రస్తుతం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల గ్రూప్-1 పరీక్ష తేదీలను ప్రకటించిన టీఎస్పీఎస్సీ బుధవారం ఇతర పోటీ పరీక్షల తేదీలను వెల్లడిస్తూ ప్రకటన జారీ చేసింది. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ గతంలో

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము • تلنگانہ سرکار

..మిగతా 2 లో



# రేవంత్.. ఈ 100 రోజుల్లో ఏం సాధించారు?

- సచివాలయంలో విలేకరులకు స్వేచ్ఛలేదు
- మోడీకి లవ్ లెటర్లు రాస్తున్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ గెలవదని రేవంత్ చెప్పకనే చెప్పారు
- ఆయన సొంతపార్టీని కూడా మోసం చేస్తున్నారు
- రైతులకు రూ. 500 బోనస్ ఎందుకు ఇస్తలేరు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com






# కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

మొదటిపేజీ తరువాయి

రచిస్తున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట దేవస్థానం నిర్మాణంపై విచారణ చేయిస్తామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం విషయంలో మార్పులు, చేర్పులు ఉంటాయన్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా దాన్ని పూర్తిచేస్తామని చెప్పారు.

" బీఆర్ఎస్ ప్రతిష్ఠ దిగజారింది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రాలేదు. ఆ పార్టీ ఖాళీ అయింది. లోక్‌సభ ఎన్నికల్లో వారికి ఒక్క సీటూ రాదు. రాష్ట్రంలో 13,14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది. బీఆర్ఎస్‌నేతలే మమ్మల్ని అభినందిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత శ్రమించాలి. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసింది. తెలంగాణ నుంచి ఆయన పోటీ చేస్తే ప్రజలు కచ్చితంగా గెలిపిస్తారు'' అని కోమటిరెడ్డి అన్నారు.

**3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..**

కేసీఆర్ కు దిక్కు లేక ఆర్ఎస్పీ కాళ్లు పట్టుకున్నాడని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. " అధికారం వచ్చిన 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నదంతా దోచుకుని తిన్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టంలో 6 వేల స్కూళ్లు మూసివేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అవుతున్నాయి ."అన్నారు.



# 'రైతు నేస్తం' ప్రారంభం

- అన్నదాతలకు వీడియో కాన్ఫరెన్స్ సేవలు
- ఆన్‌లైన్ వేదికగా సాగుబడి శిక్షణలు
- వ్యవసాయ నిపుణలతో మాట్లాడే అవకాశం
- రైతులంతా తప్పక వినియోగించుకోవాలి
- ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో కొత్తగా 'రైతు నేస్తం' కార్యక్రమం అమల్లోకి వచ్చింది. ఈ కార్యక్రమాన్ని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొనే సమస్యలు తెలుసుకుని వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించడానికి వీలుగా 'రైతు నేస్తం' కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరువొచ్చినా, కష్టమొచ్చినా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు ఇందులో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,601 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ విధానంతో అనుసంధానం చేసే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మకంగా తొలి విడత 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ. 97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సదుపాయం వీలుకల్పిస్తుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు వ్యవసాయ రంగంలో అధునాతన మెలకువలను వారికి అందిస్తుంది. ఈ కార్యక్రమంలో




ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

ప్రతి సీజన్‌లో రైతులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. రాష్ట్రంలో ఎదురవుతున్న కరవు పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కోవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి, మిర్చీ పంటలకే పరిమితం కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్‌లో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని, రైతులందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు రైతు బీమా పథకంతో పాటు పంటల బీమా పని చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.



# మా ప్రభుత్వాన్ని టచ్ చేస్తే.. పండబెట్టి తొక్కుతాం..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు అభివృద్ధి చేయమని అడిగినట్టు చెప్పుకొచ్చారు. ఇదే క్రమంలో.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని ఎవరైనా ట్రై చేసినా..'' టచ్ చేసి చూడండి.. అగ్గి కణికలై, మానవ బాంబులై.. నా కొడకల్లారా.. ఎవరైన మిగిల్తే చూస్తా.. ఒక్కొక్కన్ని పండబెట్టి తొక్కి.. పేగులు బయటకు తీసి మెడలేసుకుని ఊరేగుతాం' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై సీఎం నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్లు, కేంద్రంలో బీజేపీ పదేండ్లు అధికారంలో ఉండి తెలంగాణకు ఏమీ చేయలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కాకముందే ఏమి చేయలేదంటూ విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మోదీ ప్రధానిగా పదేళ్లు ఉండొచ్చు.. కానీ, ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల ప్రభుత్వం వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరట. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడతామనడం.. దేశానికి మంచిదా? విజ్ఞులు, మేధావులు ఆలోచన చేయాలి. దుర్మార్గమైన రాజకీయాలకు పాతరేయాలి. పాలమూరు పేద బిడ్డ ఈ రాష్ట్రాన్ని పాలించకూడదా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు.. మా జోలికొస్తే అంతు చూస్తాం. నల్లమల నుంచి తొక్కుకుంటూ వచ్చి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చా. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలి.. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి'' అని సీఎం అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతూ ఉద్యోగాలు ఇస్తూ.. నిరుద్యోగులకు భరోసా ఇస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 3 నెలలుగా విశ్రాంతి లేకుండా సచివాలయానికి వెళ్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కష్టపడుతున్నామని వివరించారు. అప్పట్లో పాలమూరు బిడ్డ అయిన బూర్గుల రామకృష్ణారావును నెహ్రూ ముఖ్యమంత్రి చేశారని.. ఇప్పుడు సోనియా గాంధీ తనకు అవకాశం ఇచ్చారని రేవంత్ రెడ్డి ఎమోషనల్ అయ్యారు. తన పూర్వీకుల్లో ఎవరూ రాజకీయాల్లో లేరని చెప్పుకొచ్చారు. తాత, తండ్రి పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదన్నారు. నీకు రాజకీయాలు అవసరమా? అని తనను గతంలో అనేక మంది హేళన చేశారని సీఎం గుర్తుచేసుకున్నారు.

# దేశమంతా.. సందేశ్ ఖాళీ తుఫాన్

మొదటిపేజీ తరువాయి

కుటుంబం లేకపోవడంతో వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని అన్నారు. ఈ దేశమే నా కుటుంబమని వారు తెలుసుకోవాలి. ఈ సోదరీమణులంతా నా కుటుంబమే. నాకు ఏదైనా సమస్య వస్తే.. ఈ మాతృమూర్తులు, సోదరీమణులు, కుమార్తెలు ఓ కవచంలా నిలుస్తారు. సందేశ్‌ఖాలీలో అకృత్యాలు సిగ్గుచేటు. కానీ వాటిని టీఎంసీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆ ప్రభుత్వం మీ మీద కంటే.. తన నేతలపైనే నమ్మకం ఉంచింది. ఈ మాఫియాపై పోరాడేందుకు బెంగాల్ మహిళలు బయటకు వచ్చారు. ఇప్పుడు ఈ రాష్ట్రం మొత్తం సందేశ్‌ఖాలీ తుపానును ఎదుర్కోనుంది'' అని వ్యాఖ్యలు చేశారు. ''టీఎంసీ పార్టీ మహిళలను రక్షించలేదు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాలకు ఉరిశిక్ష విధించాలని భాజపా నిర్ణయించింది. మహిళలు ఫిర్యాదు చేసేందుకు మేము 'విమెన్ హెల్ప్‌లైన్'ను ఏర్పాటుచేశాం. మమతా బెనర్జీ ప్రభుత్వం వల్ల బెంగాల్‌లో అది పనిచేయడం లేదు'' అని విమర్శించారు. మోదీ సభ నేపథ్యంలో సందేశ్‌ఖాలీ ప్రాంతానికి చెందిన మహిళలు బస్సుల్లో బయల్దేరారు. అయితే పోలీసులు వాటిని మధ్యలోనే అడ్డుకున్నారు. భద్రతాపరమైన కారణాలతో వాటిని నిలిపివేసినట్లు వెల్లడించారు. భాజపానే ఆ బస్సులను ఏర్పాటుచేసింది. తమను కావాలనే అడ్డుకున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు.



# 'ఎల్ఆర్ఎస్' పై బీఆర్ఎస్ పోరుబాట

మొదటిపేజీ తరువాయి

చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు.

**హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ ఆఫీసుల ఎదుట..**

హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ కార్యాలయాల ముందు కూడా బీఆర్ఎస్ నిరసన చేపట్టింది. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజుల వసూలును నిలిపివేయాలంటూ అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ ధర్నాల్లో ఆయా ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అమీర్‌పేటలోని మైత్రివనం దగ్గర సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సనత్‌నగర్, సికింద్రాబాద్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్‌తోపాటు కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

## రష్యా – ఉక్రెయిన్ వార్ లో

# హైదరాబాదీ మృతి

మొదటిపేజీ తరువాయి

అనే భారతీయుడు దుర్మరణం చెందాడని తెలుసుకున్నాం. కుటుంబ సభ్యులు, రష్యా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఆయన పార్థివదేహాన్ని భారత్ కు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.' అని రాయబార కార్యాలయం పోస్ట్ లో పేర్కొంది.

భారీ వేతనంతో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రష్యాకు తీసుకెళ్లిన దాదాపు రెండు డజన్ల మంది భారతీయుల్లో ఒకడు అస్ఫాన్. అయితే అఫ్సాన్ మరణ వార్తను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తమకు తెలియజేశారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. గత నెలలో ఈ అంశాన్ని హైలైట్ చేసిన వారిలో ఒవైసీ ఒకరు. తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, జమ్ముకశ్మీర్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు చెందిన పురుషులు ఈ విధంగా మోసపోయి యుద్ధంలో పాల్గొనాల్సి వస్తోందని ఫిబ్రవరి 21న విదేశాంగ మంత్రి కి లేఖ రాశానని ఎంఐఎం నేత తెలిపారు. రష్యాలో చిక్కుకున్న కనీసం 20 మంది భారతీయులు భారత అధికారులను సంప్రదించారని, వారిని స్వదేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 29న తెలిపింది. రష్యాలో చిక్కుకున్న వారిలో చాలా మందిని దుబాయ్ కు చెందిన ఫైజల్ ఖాన్ అనే ఏజెంట్ మోసం చేసినట్లు తెలుస్తోంది.

# గ్రూప్స్‌పరీక్షల తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. అయితే గ్రూప్ 1 మెయిన్స్‌తో సహా గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల తేదీలపై చర్చించిన కమిషన్ ప్రిలిమ్స్ పరీక్షల తేదీలను ప్రకటించింది. గ్రూప్ 1 మెయిన్స్ అక్టోబర్ 21 నుంచి జరుగనున్నాయి. గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఆగస్టు 7 , 8 తేదీల్లో నిర్వహించనుంది. గ్రూప్ -3 పరీక్ష ఈ ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేసింది. టీఎస్పీయస్సీ గ్రూప్- 1కు ఈ ఏడాది ఫిబ్రవరి 19వ తేదీన 563 పోస్టులకు నోటిఫికేషన్ ప్రకటించగా.. మార్చి 14వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగుస్తోంది. గ్రూప్- 2 కి 2022 డిసెంబర్ 29వ తేదీన 783 పోస్టులకు ప్రకటన విడుదల చేసింది. గ్రూప్- 3 కి 2022 డిసెంబర్ 30న 1388 పోస్టులకు ప్రకటన జారీ చేసింది.

# మా ఇంట్లోనూ బోరు బావి ఎండిపోయింది

- కర్ణాటకలో నీటి ఎద్దడి నిజమే
- సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తున్నాం
- నీటి కొరతకు బీజేపీ కూడా కారణమే..
- మేకేదాటు ప్రాజెక్టుకు ఆమోదం తెలపడం లేదు
- కర్ణాటక డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



తాజాగా బెంగళూరులో నీటి ఎద్దడిపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. నగరంలో రోజురోజుకీ నీటి కొరత తీవ్రతర అవుతుందని, దాదాపు 3000 పైగా బోరు బావులు ఎండిపోయాయని తెలిపారు.తన ఇంటి వద్ద ఉన్న బోరు బావి కూడా ఎండిపోయిందని తెలిపారు. నీటి సమస్యను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని చెప్పారు. సంబంధిత అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా సరాఫరా చేస్తామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి సరఫరా జరిగేలా చూస్తామని తెలిపారు. నగరంలో నీటి కొరతకను తీర్చలేని పరిస్థితులకు కేంద్రంలోనీ బీజేపీ కూడా కారణమేనంటూ శివకుమార్ విమర్శించారు.

బెంగుళూరుకు మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో మేకేదాటు ప్రాజెక్టుకు తాము శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని పాదయాత్ర చేసినా.. కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుత సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని అయినా ఈ ప్రాజెక్టు అనుమతులు ఇస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

కరవు పరిస్థితులతో తాగునీటి కొరత గ్రామాలనే కాకుండా, సిలికాన్ సిటీలో, అందులోనూ సీఎం అధికార నివాసం కృష్ణను కూడా పీడిస్తోంది. నగరంలో తాగునీటి సరఫరా అరకొరగా ఉంది. దీంతో సీఎం నివాసానికి జలమండలి కొళాయిల నుంచి నీరు రావడం లేదు. అధికారులు హడావుడిగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మార్చి మొదటి వారమే ఇలా ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో నీటి ఎద్దడి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మమ్మల్ని విమర్శించే అర్హత బీజేపీకి లేదు

- ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**




ఎన్‌డీఎస్ఏ బృందం నాలుగు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఎ నాలుగు నెలలు రిపోర్టు సమర్పిస్తామని తెలిపిందని, అంతకన్నా ముందే ప్రాథమిక రిపోర్ట్ వీలైనంత తొందరలో ఇవ్వాలని కోరామన్నారు. దాని ఆధారంగా వెంటనే డాం రిపేర్ తో పాటు తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ టిఆర్ఎస్ కు ఏటీఎంగా మారటానికి ప్రధాన కారణమే మోడీ ప్రభుత్వమని, కార్పొరేషన్ల ద్వారా 84 వేల కోట్ల రుణం అందించింది కేంద్రమే కదా అని ఆయన అన్నారు. మమ్మల్ని విమర్శించే అర్హత బీజేపీకి లేదన్నారు. నిపుణుల కమిటీకి కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. మేడిగడ్డలో అక్టోబర్ 21న పిల్లర్లు కుంగిపోయిన అంశాలను నిపుణుల కమిటీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. మేము కోరిన వెంటనే జలశక్తి శాఖ కమిటీ వేసి పరిశీలనకు పంపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన అంశంలో పునరుద్ధరణకు చేయాల్సిన అంశంలో ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మీ సలహాలను పాటించి మెడిగడ్డను తిరిగి ఉపయోగంలోకి తెస్తామన్నారు. బ్యారేజి డ్యామేజ్ కి రీజన్స్ చెప్పాలన్నారు.

అంతేకాకుండా.. 'సమస్యకు కారణం ఎవరు అనేది అడిగాం. వర్షాలు రాకముందే ఎలాంటి స్టెప్స్ తీసుకోవాలి. బ్యారేజీలు రిపెర్స్ చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..సాధ్యాసాధ్యాలు చెప్పండి. ఎన్‌డీఎస్ఏ కమిటీకి పూర్తి సహకారం ఉంటుంది. ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ ఎన్‌డీఎస్ఏ కమిటీకి ఇవ్వాలని కోరుతున్నాం. ఎవరైనా ఎన్‌డీఎస్ఏ కమిటీ కి సహకారం ఇవ్వకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కటినమైన చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకే వచ్చినట్లు చెప్పిన కమిటీ. రేపు ఉదయం మెడిగడ్డ, అనంతరం అన్నారం, రేపు రాత్రి రామగుండం. 8న సుంధిల్ల బ్యారేజి విసిట్ ఉంటుంది. టెస్టుల కోసం ప్రపంచంలో ఎంత అత్యాధునిక టెక్నాలజీ వాడాలని సుచించాం. రిపేర్ చేసి మళ్ళీ అందుబాటులోకి వస్తె రాష్ట్రానికి మంచిది. వర్షాకాలంకు ముందే అందుబాటులోకి వస్తె మరీ మంచిది. ఈఎన్‌సీ నాగేందర్ ఆధ్వర్యంలో అయ్యర్ కమిటీ విసిట్ పూర్తి చేసుకుంటుంది. ఎన్‌డీఎస్ఏ ప్రాథమిక రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే నిర్మాణ సంస్థ పై చర్యలు తీసుకుంటాం. ఎల్అండ్‌టీ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు చేస్తోంది. మేము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం. నిర్మాణ సంస్థ కు భాధ్యత ఉండాలి. జుడిష్యల్ ఎంక్వైరీ పై త్వరలోనే ముందడుగు ఉంటుంది' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# రేవంత్.. ఈ 100 రోజుల్లో ఏం సాధించారు?

- సచివాలయంలో విలేకరులకు స్వేచ్ఛలేదు
- మోడీకి లవ్ లెటర్లు రాస్తున్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ గెలవదని రేవంత్ చెప్పకనే చెప్పారు
- ఆయన సొంతపార్టీని కూడా మోసం చేస్తున్నారు
- రైతులకు రూ. 500 బోనస్ ఎందుకు ఇస్తలేరు
- రుణమాఫీ ఏమైంది?.. బడ్జెట్ లో నిధులేవి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నల వర్షం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**



వందరోజుల పాలన చూసి ఓటేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాయని.. ఈ వంద రోజుల పాలనలో ఏముందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన బుధవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యాయని.. తాము అధికారంలో ఉన్న సమయంలో ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేదా? అంటూ ప్రశ్నించారు. జర్నలిస్టులు సచివాలయంలో అన్ని ఫ్లోర్లు స్వేచ్ఛగా తిరిగేవారని.. ప్రస్తుతం సచివాలయంలో విలేకరులకు ఎందుకు స్వేచ్ఛ లేదని హరీశ్‌రావు నిలదీశారు. నిధుల దుర్వినియోగమని చెప్పినవారు ఆరుగురిని పీఆర్వోలుగా ఎందుకు పెట్టుకున్నారన్నారు. సీఎం తమ వందరోజు పాలన చూసి ఓటేయాలంటున్నారని.. ఈ పాలనలో ఏముందని ప్రశ్నించారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ మోదీకి లవ్ లెటర్ రాశారని విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రజలనే కాదు.. కాంగ్రెస్‌ను కూడా మోసం చేస్తున్నారన్నారు. మళ్లీ ప్రధాని అవుతారన్నట్లు రేవంత్ మాట్లాడారని.. కాంగ్రెస్ గెలవదని రేవంత్ చెప్పకనే చెప్పారన్న హరీశ్‌రావు.. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే, రేవంత్ మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారని.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అంటూనే అదే మోడల్ కావాలంటున్నారని ఆరోపించారు. పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని.. అలాంటప్పుడు మోదీని ఎందుకు అంత పొగడడమని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలో రేవంత్‌రెడ్డి అటు ప్రజలను.. ఇటు కాంగ్రెస్ పార్టీని సైతం మోసం చేస్తున్నారన్నారు. వంద రోజుల పాలనలో ఏం చేశారని ఓటువేయాలన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. కనీసం బడ్జెట్‌లోనూ రైతు రుణమాఫీ నిధుల కేటాయింపులు లేవన్నారు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. వచ్చే యాసంగికైనా రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువొచ్చిందన్నారు. ట్యాంకర్ల ద్వారా వరిపంటకు నీళ్లుపోయాల్సిన దుస్థితి ఎదురైందన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.4వేల పింఛన్లు ఇస్తామన్నారని.. కనీసం రూ.2వేల పింఛన్‌ను నెలనెలా ఇవ్వడం లేదని.. ఒక నెల ఎగొట్టారని విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో 13హామీలు ఉన్నాయని.. అవన్నీ అమలయ్యేది ఎప్పుడు? అని ప్రశ్నించారు. మహిళలను మహాలక్ష్మీలను చేస్తామన్నారని.. మరి ఏమైందని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి.. ఇప్పుడు రక్తంపిండి వసూలు చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని ఊసెత్తడం లేదని.. ఆటో అన్నలకు రూ.12వేలు ఇస్తామని చెప్పారని.. ఎందరో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ రూ.16వేలకోట్లు అప్పులు చేశారని.. ఇంకా అప్పు కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఫ్లోర్లలో ఉండే కుటుంబానికి అన్ని మీటర్లకు ఉచిత విద్యుత్ అమలులో లేదని.. మరి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అవుతాడన్నప్పు.. మోదీ సహకారం ఎందుకు కావాలని అడుగుతారన్నారు. బీజేపీ పార్టీ తమ ఎంపీలను లాగేసుకుంటుందని మండిపడ్డారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com



## జగన్ ప్రభుత్వంపై మరోసారి వైఎస్ షర్మిల విసుర్లు

- సీఎం జగన్‌కు షర్మిల కౌంటర్
- విశాఖలో చేసిన వ్యాఖ్యలపై స్పందన
- ఇదేనా విజన్ అంటూ విమర్శలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మండిపడ్డారు. విశాఖ వేదికగా సీఎం చేసిన వ్యాఖ్యలకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కౌంటరిచ్చారు. పరిపాలన రాజధానిలో ఇన్నాళ్లు పాలన మొదలు పెట్టడానికి ఏం అడ్డొచ్చింది? అంటూ ప్రశ్నించారు. 'పరిపాలన రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్మెంట్. ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్. ఆంధ్రుల తలమానికం వైజాగ్ స్టీల్ ను కేంద్రం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్. గుట్టల్ని కొట్టడం,పోర్టులను అమ్మడం, భూములను మింగడం ఇదే విశాఖపై వైసీపీ విజన్'అంటూ మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికల ముందు 10 ఏళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా ? అంటూ ట్వీట్ చేశారు.ఎన్నికల తర్వాత విశాఖలోనే నివసిస్తా.. తన ప్రమాణ స్వీకారం ఇక్కడే అంటూ సీఎం జగన్ ప్రకటించారు. సీఎం ఇక్కడికి వస్తే కార్యనిర్వాహక రాజధానిగా పురోగమిస్తుందని.. పదేళ్లలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలతో పోటీపడేలా విశాఖను తీర్చిదిద్దడంపై దృష్టి పెడతామన్నారు. పదేళ్లలో 'విజన్ విశాఖ' సాకారమయ్యేలా ప్రణాళిక రూపొందించామన్నారు. తాను విశాఖ వస్తానని అనగానే భూకబ్జాలకంటూ ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నాయని.. సీఎం విశాఖ రాకూడదనే ఉద్దేశంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారన్నారు. అమరావతిలో రాజధాని ప్రకటనకు ముందు బినామీల పేర్లతో కొన్న భూముల ధరలు తగ్గుతాయని భయపడుతున్నారన్నారు. తనకు స్వార్థ ప్రయోజనాలే ఉంటే కడప గురించి మాట్లాడతా.. భవిష్యత్తు తరాలకు ఏది చేస్తే మంచిది? ఏంచేస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.. ఆర్థికంగా పురోగమిస్తామని ఆలోచించి చేస్తానన్నారు.. కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ కోసం తాను మాత్రమే నిల్చున్నా.. ఇందుకోసం ప్రతిపక్షాలు, వారి అనుకూల మీడియాతోనూ పోరాడుతున్నామన్నారు. అమరావతిని రాజధానిగా చేయడంపై వ్యతిరేకత లేదు.. శాసన రాజధానిగా అమరావతిని, న్యాయ రాజధానిగా కర్నూలును ప్రకటించిందీ తానే అన్నారు.

## బీసీ డిక్లరేషన్ సరే.. కాపుల డిక్లరేషన్ ఎప్పుడు..?

- హరిరామజోగయ్య వ్యాఖ్యలు
- 52 శాతం కులాలకు సంక్షేమ కార్యక్రమాలు
- ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నారు



టీడీపీ జనసేనపార్టీల ఆధ్వర్యంలో మహాసభ ఏర్పాటు చేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ బీసీ డిక్లరేషన్ పేర 10 ఎన్నికల హామీలు ఇస్తూ ప్రకటనలు చేశారు.. బీసీలకు 50 ఏళ్ళకే పెన్షన్లను 3 వేల నుంచి 4 వేలకు పెంచడంతో పాటు ఏడాదికి 30వేల కోట్ల చొప్పున 5 సంవత్సరాలకు 1లక్షా 50 వేల కోట్ల రూపాయిలు బీసీల సంక్షేమానికి ఖర్చుపెట్టటం చేస్తామని ఈ హామీలన్నీ చంద్రబాబు స్వయంగా ప్రకటిస్తే.. పవన్ కల్యాణ్ బీసీలకు రాజ్యాధికారం దక్కేలా చేస్తామని 11వ హామీ అదనంగా ఇచ్చారని హరిరామయ్య జోగయ్య పేర్కొన్నారు.

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనాభాలో 52 శాతం ఉన్న బీసీ కులాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపటంతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయాలులో రిజర్వేషన్స్ సౌకర్యం కలుగచేయటం కూడా జరిగింది అని హరిరామజోగయ్య తెలిపారు. ఇక, జగన్ సీఎం అయ్యాక 34శాతం రిజర్వేషన్నీ 24 శాతానికి కుదించటంతో బీసీల విరోధిగా ముద్రపడ్డారు. అయితే, ప్రజారాజ్యం పార్టీ 2009 ఎన్నికలలో బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన 110 అసెంబ్లీలో సీట్లు కేటాయించిన ఘనత చిరంజీవికే దక్కింది అని ఆయన చెప్పుకొచ్చారు. నారా లోకేష్ పోటీచేయబోయే మంగళగిరి నియోజకవర్గం వేదికగా జయహో బీసీ అనే నినాదంతో రాబోయే ఎన్నికల సందర్భంలో ఇక, బీసీలకు వివిధ పథకాల ద్వారా దక్కుతున్న లబ్ధికన్నా మించిన లబ్ధి అనటానికి ఏమాత్రం సందేహం లేదు అని హరిరామయ్య జోగయ్య పేర్కొన్నారు. ఇదే సందర్భంగా జనాభాలో 25శాతం ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తుల ఆర్థిక సామాజిక పరిస్థితులను కూడా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. కాపు కులస్తులు బ్రిటీష్ ప్రభుత్వకాలంలోనే బీసీలుగానే పరిగణింపబడుతున్నారు. అయితే, దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తప్ప మిగిలిన రెడ్డి రాజులు పరిపాలించిన కాలంలో ఈ కులాన్ని బీసీల జాబితా నుంచి తప్పించటం జరిగిందని ఆయన అన్నారు. కోట్ల విజయభాస్కరరెడ్డి హాయాంలో జీఓ నెంబర్ 30ద్వారా ఈ కులాన్ని బీసీలుగా చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో తప్పించారని వెల్లడించారు. ఇక, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ముద్రగడ పద్మనాభం చేసిన ఆందోళన ఫలితంగా మంజునాధన్ కమీషన్ ఏర్పాటు చేసి.. సదరు కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఈ జాతులను బీసీలుగా గుర్తిస్తూ, శాసనభ చట్టం చేసి గవర్నర్ ఆమోదం పొంది.. 9వ షెడ్యూలుగా చేర్చవలసినదిగా కేంద్రానికి పంపారు అనే విషయాన్ని హరిరామయ్య జోగయ్య తెలిపారు. ఇక, చట్టప్రకారం చూస్తే ఈనాడు కూడ కాపులు, బలిజలు, తెలగ, ఒంటరి కులస్తులను బీసీలుగానే పరిగణించవలసి వస్తుంది అని హరిరామయ్య జోగయ్య తెలిపారు. బీసీలు అంటే ఆర్థికంగాను, విద్యాపరంగాను, సామాజికపరంగాను వెనుకబడి ఉన్నారనే దానిలో ఏమాత్రం సందేహం లేదు.. అయితే, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల ప్రకారం ఈ కులస్తులు 50 శాతం దాటి రిజర్వేషన్స్ సౌకర్యం కలుగచేయటానికి టెక్నికల్ గా, న్యాయపరంగా ప్రభుత్వాలకు ఇబ్బందులు ఉండవచ్చు అని ఆయన వెల్లడించారు. కానీ, బీసీలతో సమానంగా 25శాతం జనాభా ప్రాతిపదికన 5 సంవత్సరాలలో మరో 65 వేల కోట్లు రూపాయిలు ఈ కులస్తులకు బీసీలతో సమానంగా సంక్షేమం దక్కాల్సి ఉందన్నారు.

## వైసీపీకి మరో ఎమ్మెల్యే గుడ్ బై

- పార్టీని వీడిన మరో ఎమ్మెల్యే
- జనసేనలో చేరుతున్నట్లు ప్రకటన
- చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ అధికార వైఎస్ఆర్‌సీపీ నుంచి నేతల వలసలు ఎక్కువ అవుతున్నాయి. టికెట్ దక్కలేదనే అసంతృప్తితో నేతలు వైసీపీని వీడుతున్నారు. ఈ క్రమంలోనే మరో ఎమ్మెల్యే వైసీపీకి గుడ్ బై చెప్పారు. గురువారం (మార్చి7) పార్టీని వీడి, మరో పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వైసీపీ గుడ్ బై చెప్పారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. రాజీనామా లేఖను అధిష్టానానికి పంపించారు. ఇదే క్రమంలో వైసీపీ మీద తీవ్ర విమర్శలు చేశారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఇటీవలే శ్రీనివాసులు కలిశారు. దీంతో క్రమశిక్షణా చర్యల కింద వైసీపీ ఆయన్ని సస్పెండ్ చేసింది. ఈ క్రమంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించిన ఆరణి శ్రీనివాసులు.. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. గురువారం జనసేనలో చేరనున్నట్లు తెలిపారు. అలాగే బలిజ కులానికి చెందిన తనకు వైసీపీలో అనేక అవమానాలు ఎదురయ్యాయని ఆరోపించారు. వైసీపీలో కాపులకు జరుగుతున్న అన్యాయాన్ని చూడలేకే ఆ పార్టీ నుంచి బయటకు వస్తున్నట్లు ప్రకటించారు.చిత్తూరుని అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ తనకు అవకాశం లేకుండా చేశారని శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉండి ప్రజలు సమస్యలు పరిష్కరించలేకపోయానని అన్నారు. చిత్తూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి వైఎస్ఆర్‌సీపీ పట్ల నిబద్ధతతో పనిచేశానన్న ఆయన.. 2024 ఎన్నికల్లో టికెట్ ఇస్తామని చెప్పి వైసీపీ మోసం చేసిందని ఆరోపించారు. తర్వాత రాజ్యసభ టికెట్ ఇస్తామని చెప్పి అప్పుడూ మొండిచేయి చూపించారని విమర్శించారు. చిత్తూరులో కాపు భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించలేదన్న ఆయన.. రోడ్లకు సైతం డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు.



## పార్టీ దిగ్గజ నేతలు ఏమయ్యారు..?

- రిటైర్మెంట్ తీసుకున్నారా? ఇచ్చారా?
- ఉత్తరాంధ్రలో ఆసక్తికర చర్చ
- 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారా?

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీలో సీనియర్లపై ఉత్తరాంధ్రలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఒకప్పటి ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ దిగ్గజ నేతలు ఏమయ్యారు? సీనియర్లకు అధిష్టానం పొలిటికల్‌గా రిటైర్మెంట్ ఇచ్చేసిందా? లేదంటే వాళ్లే తీసేసుకున్నారా? దశాబ్దాలుగా పొలిట్‌బ్యూరోలో ఉన్న నేతల పేర్లు ఎన్నికల సమయంలో ఎందుకు చర్చకు ఎందుకు నోచుకోవడం లేదు? మొన్నటి వరకు ఈ ప్రాంత రాజకీయాలను శాసించిన వాళ్లంతా ఏమయ్యారు? ఇదే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొనసాగుతన్న చర్చ. శ్రీకాకుళం మొదలు విజయనగరం, బొబ్బిలి, నెల్లిమర్ల, ఉమ్మడి విశాఖ జిల్లాలో రాజకీయ ఉద్దండులు 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారా లేక వారిని దూరం పెట్టారా? ఈ సమయంలో కాకలు తీరిన నేతల పేర్లు వినిపించకపోవడం చర్చకు దారితీసింది.విజయనగరం జిల్లాను అప్పట్లో పాలించిన రాజులు ప్రజాస్వామ్య దేశంలోనూ తమ పాత్ర పోషిస్తూ వస్తున్నారు. పూసపాటి సంస్థానం నుంచి బొబ్బిలి రాజుల వరకు జిల్లాలో ప్రత్యక్ష రాజకీయాల్లో తమదైన ముద్ర వేసిన వారే. కేంద్ర మంత్రిగా పనిచేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు జిల్లా రాజకీయాలను నాలుగున్నర దశాబ్దాలుగా శాసిస్తూ వస్తున్నారు. 1978 నుంచి వరుసగా పోటీచేస్తూనే ఉన్నారు. ఈ ఎన్నికల్లో మాత్రం ఆయనకు ఇంకా ఎంపీ టికెట్ ప్రకటించలేదు. అది బీసీలకు ఇస్తారన్న టాక్ వినిపిస్తోంది. అశోక్ గజపతి రాజు కూడా వయసు రీత్యా రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటున్న సమయంలో పార్టీ కూడా ప్రత్యామ్నాయాలు వెతుకుతోంది. ఈసారి ఆయన ఎంపీగా బరిలో లేకపోతే ఇక ఆయన పొలిటికల్ రిటైర్మెంట్ ఖాయం అయినట్లే. ఇదే జిల్లా బొబ్బిలికి చెందిన కీలక నేత, మాజీ మంత్రి సుజయ క్రిష్ణ రంగారావుకు కూడా టికెట్ ఇవ్వలేదు. ఆయన సోదరుడు బేబీ నాయనకు దక్కడంతో సుజయ క్రిష్ణ రంగారావు రాజకీయం ముగిసినట్లేనా అన్న అనుమానాలు టీడీపీ శ్రేణుల్లో వ్యక్తం అవుతున్నాయి.

## ప్రాణం తీసిన చెంపదెబ్బ

- తూర్పుగోదావరి జిల్లాలో విషాదం
- భర్త చెంపదెబ్బ కొట్టడంతో భార్య మృతి
- కొవ్వూరు మండలంలో జరిగిన ఘటన



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. భార్యభర్తల మధ్య తలెత్తిన గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఆగ్రహంతో భర్త చెంపదెబ్బ కొట్టడంతో భార్య చనిపోయింది. డ్వాక్రా రుణం వాయిదా చెల్లింపు విషయంలో తలెత్తిన గొడవ ఆ ఇల్లాలి ప్రాణం తీసుకుంది. కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. భార్యభర్తల మధ్య తలెత్తిన గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఆగ్రహంతో భర్త చెంపదెబ్బ కొట్టడంతో భార్య చనిపోయింది. డ్వాక్రా రుణం వాయిదా చెల్లింపు విషయంలో తలెత్తిన గొడవ ఆ ఇల్లాలి ప్రాణం తీసుకుంది. కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొవ్వూరు మండలం మద్దూరు గ్రామానికి చెందిన సంద్ర వీరబాబు. లావణ్య సాయి దీపిక భార్యాభర్తలు. అయితే డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా ఉన్న లావణ్య.. సంఘం తరుపున అప్పు తీసుకుంది. అయితే ఈ రుణం చెల్లింపు విషయంలో గత వారం రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే మంగళవారం భార్యాభర్తలు ఇద్దరూ మరోసారి గొడవపడ్డారు. తీసుకున్న రుణం వాయిదా చెల్లించేందుకు డబ్బులు ఇవ్వాలని లావణ్య అడగటంతో వీరబాబులో కోపం కట్టలు తెంచుకుంది. ఆగ్రహంతో భార్యపై బలంగా చేయి చేసుకున్నాడు. చెంపపై బలంగా కొట్టడంతో లావణ్య అక్కడిక్కడే చనిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే చెంపదెబ్బతోనే చనిపోయిందా లేదా మరేదైనా అనారోగ్య సమస్యనా అనే విషయం ఇంకా వెల్లడికాలేదు. కానీ వీరబాబు చెంపదెబ్బ కొట్టడంతోనే లావణ్య చనిపోయిందని స్థానికులు చెప్తున్నారు . మరోవైపు వీరబాబు, లావణ్యలకు 13 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఊహించని విధంగా లావణ్య చనిపోవటం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పిల్లలు ఇద్దరూ తల్లిలేని వాళ్లు అయ్యారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. క్షణికావేశంలో వీరబాబు చేయి చేసుకోవటం ఆమె ప్రాణం తీసిందని ఆరోపిస్తున్నారు.

## త్వరలో టీడీపీ రెండో లిస్ట్..!

- చంద్రబాబు ఇంటికి నేతల క్యూ
- త్వరలోనే రెండో జాబితా ప్రకటన!
- టికెట్ కోసం క్యూ కట్టిన నేతలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇంటికి ఆ పార్టీ నేతలు క్యూ కట్టారు. ఒకట్రెండు రోజుల్లో టీడీపీ నుంచి రెండో లిస్టు వస్తుందనే అంచనాల మధ్య టికెట్ కోసం ప్రయత్నిస్తున్న ఆశావహులు అధినేత ప్రసన్నం కోసం ఇంటికి వరుస కట్టారు. ఇప్పటికే టీడీపీ, జనసేన నుంచి ఉమ్మడిగా తొలి జాబితా విడుదలైంది. 99 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించగా.. ఇందులో టీడీపీ నుంచి 94, జనసేన నుంచి ఐదుగురు ఉన్నారు. మరో 19 స్థానాలను జనసేనకు కేటాయించగా .. పవన్ కళ్యాణ్ పేర్లు ప్రకటించాల్సి ఉంది. అయితే రెండో జాబితాలో టీడీపీ నుంచి 25 నుంచి 30 మంది అభ్యర్థులను, జనసేన నుంచి పదిపేర్లను ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతోంది. రెండో లిస్టుకు సంబంధించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇప్పటికే చర్చలు జరిపారు. త్వరలోనే వీరిద్దరూ ఢిల్లీకి వెళ్తారని తెలుస్తోంది. అయితే ఢిల్లీకి వెళ్లే లోపలే రెండో లిస్టు ప్రకటిస్తారా లేదా హస్తినకు వెళ్లి వచ్చిన తర్వాత రెండో జాబితా ప్రకటన ఉంటుందా అనే విషయమై క్లారిటీ లేదు. కానీ తొలి జాబితాలో చోటు దక్కని నేతలు, ఈసారి ఎన్నికల్లో పోటీచేయాలని భావిస్తున్న నేతలు టీడీపీ అధినేత ఇంటికి క్యూ కట్టారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గౌతు శ్యామ్‌సుందర్ శివాజీ చంద్రబాబును కలిశారు. అలాగే కళా వెంకట్రావు, గుమ్మనూరు జయరాం చంద్రబాబుతో భేటీ అయ్యారు. అదే విధంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి పెందుర్తి నేత బండారు అప్పలనాయుడు చంద్రబాబును కలిశారు. మరోవైపు సర్వేపల్లి స్థానం నుంచి పోటీ చేయాలని సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తన టికెట్ వ్యవహారమై చంద్రబాబుతో చర్చించేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. అలాగే పెందుర్తి స్థానం నుంచి బరిలో నిలవాలని బండారు సత్యనారాయణమూర్తి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బండారు అప్పలనాయుడు.. టీడీపీ అధినేతతో చర్చించినట్లు సమాచారం. అలాగే పలాస టికెట్‌ను గౌతు శిరీష ఆశిస్తున్నారు. దీనిపై అధినేతతో మాట్లాడేందుకు గౌతు శ్యాంసుందర్ శివాజీ చంద్రబాబు నివాసానికి వచ్చారు. ఇదే సమయంలో జనసేనతో పొత్తులో ఉండటంతో ఆయా స్థానాలపై క్లారిటీ కోసం భేటీ అయినట్లు సమాచారం.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ తగ్గింపు
- ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్‌పై నిర్ణయం
- రెండేళ్ల నుంచి ఒక ఏడాదికి తగ్గించారు




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ గరిష్ఠ పరిమితిని రెండేళ్ల నుంచి ఒక ఏడాదికి తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏసీబీ, ఇతర విభాగాల విచారణ సస్పెన్షన్ కేసులపై 4 నెలలకు ఒకసారి సమీక్ష చేయాలని పేర్కొంది. ప్రస్తుతం ఇది ఆరు నెలలకోసారి సమీక్ష చేయాలని ఉంది. అన్ని విభాగాలు, కలెక్టర్లు ఈ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగులకు భారీ ఊరట అని చెప్పొచ్చు.. అలాగే కేసులపై సమీక్ష అంశం కూడా మరో రిలీఫ్ అంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) సిబ్బంది తమ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వివిధ జిల్లాలనుంచి వచ్చిన వీరు మొదట తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, ఆ తరువాత సచివాలయంలోని ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని వేర్వేరుగా కలిసి విన్నపాలను అందజేశారు. వివిధ క్యాడర్లలో పని చేస్తున్న సిబ్బందికి గ్రేడ్లు నిర్ణయించి పీఆర్‌సీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు. వినతులపై అధికారులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఏటా జూన్ 20న 'రెవెన్యూ డే'గా పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై సీఎస్ జవహర్‌రెడ్డికి రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

## జగన్ గెలిచేది లేదు.. ప్రమాణస్వీకారం చేసేదీ లేదు

- సీఎం జగన్ జగన్ పై గంటా శ్రీనివాసరావు సెటైర్లు
- వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- వైజాగ్‌లో 128 ఎకరాల భూమి తాకట్టు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మళ్లీ గెలిచి విశాఖలోనే సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సెటైర్లు వేశారు. జగన్ మళ్లీ గెలిచేది లేదు. ప్రమాణస్వీకారం చేసేదీ ఉండదని ఎద్దేవా చేశారు. బుధవారం తన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన గంటా శ్రీనివాసరావు.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ నా కలల రాజధాని అని చెప్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి .. అభివృద్ధి మాటేమో కానీ, ఇక్కడున్న భూములను తాకట్టు పెట్టారని గంటా ఆరోపించారు. వైజాగ్‌లో 128 ఎకరాల ప్రభుత్వ భూమిని తాకట్టుపెట్టారనీ.. సచివాలయాన్నే తాకట్టుపెట్టిన వైసీపీ సర్కారుకు ఇదేమీ పెద్ద విషయం కాదని సెటైర్లు వేశారు. ఉగాది పండుగకు వైజాగ్ వస్తామని చెప్పి.. ఇప్పుడు గెలిచాకా వస్తామని చెప్పడం ఎంత వరకూ కరెక్ట్ అని గంటా ప్రశ్నించారు. విజన్ వైజాగ్ డాక్యుమెంట్ రిలీజ్ చేసిన జగన్‌కు.. విశాఖ మీద చిత్తశుద్ధి ఉంటే ఇన్నిరోజులు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆఖర్లో ఇలా చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. ఇక వైసీపీ గురించి విశాఖ ప్రజలకు బాగా తెలుసన్న గంటా శ్రీనివాసరావు.. అందుకే 2014లో వైఎస్ విజయమ్మను ఓడించారని గుర్తుచేశారు. 2019 ఎన్నికల్లోనూ విశాఖలోని నాలుగు స్థానాలలో వైసీపీ ఓడిపోయిందని అన్నారు. ఆఖరికి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓడిపోయారన్న గంటా.. ఇవన్నీ గమనిస్తే వైసీపీకి విశాఖలో ఎంత విలువ ఉందో తెలుస్తుందంటూ ఎద్దేవా చేశారు. విశాఖలో ఫ్లోటింగ్ బ్రిడ్జి, బస్ బేల నిర్మాణాల్లో వైసీపీ శక్తి తెలిసిపోయిందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. విశాఖపట్నంలో 17 హెలిప్యాడ్‌లు తప్ప ఎలాంటి నిర్మాణాలు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఐటీ హబ్‌ను ఆపేసిన మీరు.. ఇంకేం అభివృద్ధి చేస్తారని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తే.. వైసీపీ ప్రభుత్వం రాగానే అడ్డుపడి నిలిపివేసిందని మండిపడ్డారు.



## టన్నెళ్లలో ప్రయాణం సూపర్ : వైఎస్ జగన్

- వెలిగొండ ప్రాజెక్టు టన్నెళ్లను ప్రారంభించిన జగన్
- రెండు టన్నెళ్లను ప్రారంభించి జాతికి అంకితం చేసిన సీఎం
- టన్నెళ్లలో ప్రయాణం అద్భుతంగా ఉందన్న జగన్

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** దశాబ్దాల కల నెరవేరింది. మూడు జిల్లాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన పూల వెంకటసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ ప్రారంభించారు. ప్రాజెక్టులోభాగంగా నిర్మించిన రెండు టన్నెళ్లను వైఎస్ జగన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సభలో మాట్లాడిన వైఎస్ జగన్.. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయన కొడుకుగా తాను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అంటూ వ్యాఖ్యానించారు. "ఎన్నో దశాబ్దాలుగా కలలుగన్న మన స్వప్నాన్ని మన కళ్ల ఎదుటే ఈరోజు పూర్తైంది. ఆ టన్నెల్‌లో ప్రయాణం చేస్తున్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది.దేవుడు ఇంతటి అదృష్టాన్ని నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటాను. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీర్చడమే కాకుండా.. సాగునీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును అప్పట్లో నాన్నగారు, దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేసి మొదలు పెడితే.. ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంది" అని జగన్ అభిప్రాయపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టును 2004లో జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారు.2005 అక్టోబరులో శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండల నడుమ ఉన్న సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద మూడు వాటర్ స్టోరేజ్ పాయింట్ల వద్ద కాంక్రీట్ డ్యాముల నిర్మాణం చేశారు. శ్రీశైలంలోని కృష్ణా జలాలను తరలించేందుకు నల్లమల భూగర్భంలో దోర్నాల మండలం కొత్తూరు నుంచి కొల్లంవాగు వరకు 18 కి.మీ మేర రెండు సొరంగాలను తవ్వాలని నిర్ణయించారు. అందులో మొదటి సొరంగం నిర్మాణాన్ని 2021 జనవరి 13న పూర్తిచేస్తే, రెండో సొరంగం పనులు ఇటీవలే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.

## మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్

- శివరాత్రికి ముస్తాబైన శ్రీశైలం
- భారీగా తరలిరానున్న భక్తజనం
- శ్రీశైలం వెళ్లేవారికి ఏపీఎస్ ఆర్టీసీ శుభవార్త




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో భక్తులు తరలివస్తారు. శివరాత్రి పర్వదినం రోజున భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామిని దర్శించుకుని తరించాలని పక్క జిల్లాలు, పక్క రాష్ట్రాల నుంచి సైతం తరలివస్తుంటారు. శ్రీశైలానికి వచ్చే భక్తుల్లో కొంతమంది సొంత వాహనాల్లో ఇక్కడకు చేరుకుంటే.. చాలా మంది మాత్రం ప్రజారవాణా మీదే ఆధారపడుతూ ఉంటారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ద్వారా శ్రీశైలానికి చేరుకుని శివరాత్రి రోజు ఆ మల్లన్నను దర్శించుకుంటూ ఉంటారు. అయితే శివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులను అసౌకర్యం కలగకుండా కర్నూలు డిపో నుంచి శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చింది. 310 బస్ సర్వీసులను కర్నూలు డిపో నుంచి ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. కర్నూలు మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ ప్రత్యేక సర్వీసులను వాడుకోవచ్చని కర్నూలు డిపో అధికారులు తెలిపారు.అయితే ఈ ప్రత్యేక సర్వీసులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చేశాయి. ఏప్రిల్ ఐదో తేదీ నుంచి ఈ ప్రత్యేక బస్ సర్వీసులు మొదలయ్యాయి. శ్రీశైలంలో మార్చి 11 వరకూ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని మార్చి 12వ తేదీ వరకూ ఈ ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అలాగే కాలినడకన శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం కూడా ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇలాంటి వారి కోసం కర్నూలు డిపో నుంచి వెంకటాపురం వరకూ రూ.150 ఛార్జీతో ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆ మల్లన్నను దర్శించుకోవాలనే ఉద్దేశంతో ఈ సర్వీసులు తీసుకువచ్చినట్లు చెప్పారు.




# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్, ఉత్తమ్..

**– లోక్‌సభ అభ్యర్థుల జాబితాపై చర్చ!**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఎన్నికలకు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలన్నీ వేగం పెంచాయి. అభ్యర్థుల ప్రకటన, బహిరంగ సమావేశాలతో ఎన్నికల కదనరంగంలోకి దూకేందుకు రెడీ అవుతున్నాయి. ఈ క్రమంలో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. దేశ రాజధానిలో జరిగే కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌కు రేవంత్, ఉత్తమ్ హాజరు కానున్నారు. ఈ భేటీలో తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై చర్చించే అవకాశం ఉంది. కాగా కాంగ్రెస్ తొలి జాబితాలో తెలంగాణ స్క్రీనింగ్‌కమిటీ ఫైనల్‌చేసిన 10 మంది పేర్లు ప్రకటించే ఛాన్స్ ఉంది.

# కాంగ్రెస్‌లోకి కోనప్ప!

మొదటిపేజీ తరువాయి

బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడమే అని వారు అంటున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు ఇతర పార్టీల్లో చేరుతుండగా.. మరికొందరు ఎమ్మెల్యేలు కూడా బీజేపీ, కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో నేతలు ఇప్పటికే జెండా మార్చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారు. మరి పార్లమెంట్ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.




# పాలకుర్తిలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే..

- **ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ**
- **నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి**
- **పాలకుర్తి గడ్డ.. కాంగ్రెస్ పార్టీ అడ్డ..**
- **ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి**
- **కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కీలక నాయకులు**
- **పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన నేతలు**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ఖాళీ అవుతోంది. కాంగ్రెస్‌పార్టీలో చేరికల విషయంలో ఇంత కాలం సంయమనం పాటించిన పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి , ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ఎంపీ ఎన్నికల ముందు పార్టీలో చేరికలపై ఫోకస్‌చేశారు. దీంతో బీఆర్ఎస్‌నేతలు ఒక్కొక్కరుగా పార్టీకి రాజీనామాలు చేసి 'హస్తం' గూటికి క్యూ కడుతున్నారు. బుధవారం బీఆర్ఎస్‌నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, బిజ్జాల మాధవి, బీఆర్ఎస్‌ముఖ్య నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, యువ నాయకుడు దొంగరి ఉపేందర్ తోపాటు పలువురు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్‌లో పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారికి ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై పాలకుర్తిలో బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం.. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్‌ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌ఎన్నికల్లో కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌గల్లంతేనని జోస్యం చెప్పారు. 'పాలకుర్తి గడ్డ.. కాంగ్రెస్ అడ్డ'.. అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో బీఆర్ఎస్‌దుకాణం బంద్ అవుతుందన్నారు.

**కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌పోటీ కాదు..**

పార్లమెంట్‌ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్‌పోటీ కాదని, బీజేపీతోనే తమకు పోటీ ఉంటుందని ఝాన్సీరెడ్డి అన్నారు. పార్టీలో చేరే వారితో పాత క్యాడర్‌అంతా కలిసికట్టుగా పని చేయాలని ఝాన్సీరెడ్డి కోరారు. పాత కొత్త అని లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీకోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఝాన్సీరెడ్డి సూచించారు. మన పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని రాము, కాంగ్రెస్ నాయకులు విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, ప్రసాద్ రెడ్డి, అచ్చిరెడ్డి, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, భిక్షం గౌడ్, శ్రావణ్ కుమార్, వర ప్రసాద్, కిషన్ యాదవ్, రాజేశ్‌యాదవ్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ వేళ ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

- **గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు**
- **మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు**
- **సాయంత్రం 4 గంటల వరకే పని సమయం**

**విశాలభారతి,హైదరాబాద్:**

పవిత్ర రంజాన్ మాసం మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించింది. దీనికి ప్రతీకగా ఈ మాసంలో ఉపవాసాలను ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.



# నేడు టెన్త్‌క్లాస్‌హాల్‌టికెట్లు విడుదల

**మార్చి 18 నుంచి ఏప్రిల్2 వరకు పరీక్షలు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో 2023- 24 అకడమిక్‌ఇయర్‌కు గానూ మార్చి 18 నుంచి టెన్త్‌క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్స్ జరనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన టెన్త్ హాల్‌టికెట్లను ఎస్ఎస్‌సీ బోర్డు గురువారం విడుదల చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 18వ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షల నిర్వహణకు ఇప్పటికే టైం టేబుల్ కూడా బోర్డు ప్రకటించింది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు టెన్త్‌ఎగ్జామ్స్ జరుగుతాయి. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ ఏడాది దాదాపు 5.07 లక్షల మంది స్టూడెంట్లు పరీక్షలకు హాజరుకానున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 2,700 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**టెన్త్ ఎగ్జామ్స్‌టైం టేబుల్‌ఇదే..**

**మార్చి 18, 2024 ఫస్ట్ ల్యాంగ్వేజ్**
**మార్చి 19, 2024 సెకండ్ లాంగ్వేజ్**
**మార్చి 21, 2024 థర్డ్ లాంగ్వేజ్**
**మార్చి 23, 2024 మ్యాథమెటిక్స్**
**మార్చి 26, 2024 ఫిజికల్ సైన్స్**
**మార్చి 28, 2024 బయోలాజికల్ సైన్స్**
**మార్చి 30, 2024 సోషల్ స్టడీస్**
**ఏప్రిల్ 1, 2024 ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 1/ ఎస్సెస్సీ ఒకేషనల్ కోర్స్ (థియరీ)**
**ఏప్రిల్ 2, 2024 ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2 (సంస్కృతం, అరబిక్)**

ఓపెన్ స్కూల్ ఎగ్జామ్‌ఫీజు గడువు పొడిగింపు

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) ఆధ్వర్యంలో ఏప్రిల్ /మేలో పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఫీజు గడువును పొడిగిస్తూ టాస్ ప్రకటన వెలువరించింది. రూ.50 అపరాధ రుసుంతో మార్చి 7వ తేదీ వరకు చెల్లించాలని తెలిపింది. మీసేవా/టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల్లో మాత్రమే ఫీజును చెల్లించాలని.. పరీక్షల ఫీజు, ఇతర వివరాలకు 80084 03631 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొంది.

**ఆర్‌బీఐ అసిస్టెంట్ మెయిన్స్ ఫలితాలు విడుదల**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రాథమిక పరీక్ష నవంబర్ 18, 19 తేదీల్లో జరగగా.. డిసెంబర్ 31న మెయిన్స్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. మెయిన్స్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు త్వరలో లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహిస్తారు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో 450 అసిస్టెంట్ పోస్టులు భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. ఎంపికైన వారికి నెలకు రూ.20,700 నుంచి రూ.55,700 వరకు జీతంగా చెల్లిస్తారు.




# ఆచూకీ చెబితే రూ. 10లక్షలు బహుమతి

- **బాంబ్ బ్లాస్ట్ కేసులో ఎన్ఐఏ సంచలన ప్రకటన**
- **సమాచారం ఇచ్చిన వారి డిటైల్స్ సీక్రెట్గా**
- **ఎక్స్ లో పోస్ట్**

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

బెంగళూరులోని రామేశ్వరం కెఫే పేలుడు కేసులో నిందితుడిపై జాతీయ దర్యాప్తు సంస్థఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డును ప్రకటించింది. కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వ్యక్తి వివరాలు తెలిపిన వారికి పది లక్షల రూపాయలను నగదు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేసింది. ఈ కేసులో నిందితుడి ఫొటోను కూడా షేర్ చేసింది ఎన్ఐఏ. సమాచారం తెలిపేందుకు 080209510900, 8904241100కు కాల్ చేయాలని, లేకుంటే info.blr.nia@gov.in ఐడీకి మెయిల్ చేయాలని సూచించింది. ఆచూకీ తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచనున్నట్లు చెప్పింది. ప్రస్తుతం నిందితుడి కోసం ఎన్ఐఏ విస్తృతంగా గాలిస్తోంది. మార్చి 1వ తేదీన బెంగళూరు రామేశ్వరం కెఫేలో పేలుడు యావత్ దేశాన్ని కలవరపెట్టింది. ఈ ఘటనలో పది మంది గాయపడ్డారు. అయితే ఈ కేసును ఎన్ఐఏకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకోగా, నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు ఇప్పటికే గుర్తించారు. నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# 'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు'

- **సీఎం స్టాలిన్‌కు చేదు అనుభవం**
- **ప్రైడ్ ఆఫ్ తమిళనాడు'కు బదులుగా**
- **'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు'బ్యానర్లు**
- **మరోసారి తమిళనాడు ప్రభుత్వంపై విమర్శలు**
- **వరుస ఘటనలతో అప్రదిష్టపాలవుతున్న ప్రభుత్వం**

**విశాలభారతి,వెబ్ డెస్క్:**



'తమిళనాడు పెళ్లికూతురు' పేరుతో సీఎం స్టాలిన్ బ్యానర్ ఏర్పాటు చేశారు. 'ప్రైడ్ ఆఫ్ తమిళనాడు'కు బదులుగా 'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు'అని తప్పుగా ఆ బ్యానర్‌లో పేర్కొన్నారు. ఈ బ్యానర్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మరోసారి విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ ప్రకటనలు, బ్యానర్లలలో తప్పుల వల్ల తమిళనాడు ప్రభుత్వం వరుసగా నిందలపాలవుతున్నది. ఆ రాష్ట్రంలో ఇస్రో చేపడుతున్న రెండో రాకెట్ లాంచింగ్ కేంద్రం నిర్మాణానికి సంబంధించి వార్తా పత్రికల్లో ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనలో భారత్ రాకెట్‌కు చైనా జెండా ఉండటం వివాదానికి దారి తీసింది.

కాగా, ఇది మరిచిపోక ముందే మరో పొరపాటు జరిగింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను 'తమిళనాడు పెళ్లికూతురు'గా అభివర్ణించింది. 'ప్రైడ్ ఆఫ్ తమిళనాడు' అనే పదాలతో ఉండాల్సిన బ్యానర్‌ను 'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు' అని తప్పుగా ముద్రించారు. అయినప్పటికీ ఈ బ్యానర్‌ను బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ బ్యానర్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు. తమిళనాడు ఇంగ్లీష్ బాగా ఉందని ఒకరు, 'తమిళనాడు వధువు' స్టాలిన్ అయితే 'వరుడు ఎవరు?' అని మరొకరు వ్యాఖ్యానించారు.



# ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సింది మనమే..

- **అన్‌ఆథరైజ్డ్ లేఅవుట్ల లిస్ట్ తయారు చేయండి**
- **జిల్లాలో చెరువులు కబ్జా కాకుండా చూడండి**
- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కె. శశాంక**

**విశాల భారతి, రంగారెడ్డి బ్యూరో:**

జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జాలకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. బుధవారం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ మీటింగ్‌హాల్లో.. కలెక్టర్ శశాంక ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ ఆఫీసర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన చెరువులు కబ్జాలకు గురికాకుండా ఎఫ్‌టీఎల్‌లను గుర్తించాలని తెలిపారు. ఆక్రమణలు జరగకుండా పక్కాగా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మనపైనే ఉందన్నారు. చెరువులను జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్‌టీఐలను , బఫర్లను గుర్తిస్తూ కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురి కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టులు తయారు చేసి బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. భూములకు సంబంధించి అన్‌అథరైజడ్ లే అవుటల లిస్ట్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురుకాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్‌కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, ఆర్డీవో అనంత రెడ్డి, తహసీల్దార్‌లు , ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక శాసనమండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్

- **ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం**
- **ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుంది**

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



విశాలభారతి,హైదరాబాద్:

ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పోటీ చేయనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తామని తెలిపారు. మొత్తం ఓట్లు 1445 మంది ఉండగా, బీఆర్ఎస్ తరపున పార్టీ బీ ఫారం మీద గెలిచింది 1006 మంది అని పేర్కొన్నారు. వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారేనని తెలిపారు. దీంతో స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషిచేద్దాం అని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
5 గురువారం, 07.03.2024 హైదరాబాద్

# ఈఎస్డి కమిషనర్ ని కలిసిన సత్తయ్య



**చిట్యాల, విశాలభారతి:** రాష్ట్ర ఈఎస్డి కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రవికిరణ్ ను నల్గొండ జిల్లా మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యదర్శి బెల్లి సత్తయ్య బంజారా హిల్స్ లోని ఈఎస్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్స్ కమిషన్ గురించి మరియు పౌర సేవల గురించి మాట్లాడడం జరిగిందని సమస్యల పరిష్కారానికి కమిషనర్ సానుకూలంగా స్పందించరని సత్తయ్య తెలిపారు.



# ప్రజలను మభ్య పెట్టేందుకే ఎల్ఆర్ఎస్ తెరపైకి

**పలుస రమేష్ గౌడ్**

**వనపర్తి విశాల భారతి :** గతంలో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ స్కీములకు సంబంధించిన అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు వ్యతిరేకమని, ప్రజలను మభ్య పెట్టేందుకు మళ్లీ ఎల్ఆర్ఎస్ స్కీమ్ తో ప్రజలపై కుట్రలు పన్నుతున్నారని బి ఆర్ఎస్ పలుస రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బి ఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టర్ సమకృత భవనంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు, ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు వచ్చే ఆదాయ వనరుగా ఇటీవల ఎల్ఆర్ఎస్ పచ్చ జెండా ఊపారు. రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ప్లాట్లను రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటిశ్రీధర్, కోళ్ల వెంకటేష్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్స్ పాకనాటి కృష్ణ, పుట్టపాక మహేష్, నాగన్న యాదవ్,బాషా నాయక్,నాయకులు గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, ఉంగ్లమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ కాలనీ సమస్యలపై మెమోరాండం

- **మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**
- **వీరయ్యకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పిఎస్**
- **తోకల దుర్గాప్రసాద్ మాదిగ**



భద్రాచలం, విశాలభారతి: ఏఎంసీ కాలనీలో డ్రైనేజీలు సప్తాలు సిసి రోడ్లు నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యకు ఎమ్మార్పిఎస్ డివిజన్ నాయకులు తోకల దుర్గాప్రసాద్ మాదిగ మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టిపిసిసి ఉపాధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు పొద్దెం వీరయ్య మాట్లాడుతూ.. ఏం సి కాలనీలో గత 25 సంవత్సరాలు నుండి సరైన డ్రైనేజీలు లేక మురుగు నీరు రహదారుల పైకి వచ్చి నడవడానికి వీలు లేకుండా కంపుతో వీధులన్నీ దుర్గంధంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని అలాగే వర్షాకాలం వస్తే వీధుల్లో నివసించేవారు అంటూ రోగాలతో జ్వరాలతో సతమతమవుతున్నారని తమ దృష్టికి తోకల దుర్గాప్రసాద్ మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు తీసుకు వచ్చారని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించేటట్లు చూస్తామని ప్రజలు అధైర్య పడవద్దని ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు తప్పని సరిగా ఉంటాయని ఆయన తెలిపారని ఎమ్మార్పిఎస్ నాయకులు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

- **జీవో 58,59 ను క్రమబద్ధీకరణ చేయట్లేదు**
- **సాగర్ ఎడమ కాల్వ రైతులకు సాగు నీరు ఇవ్వలేదు**

**మిర్యాలగూడ , విశాలభారతి:** రాష్ట్రంలో ఇటీవల అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందని పేద ప్రజలకు మేలు చేసే జీవో 58,59 లను క్రమబద్ధీకరించడం లేదని బీఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ ఫీజుల తీరును నిరసిస్తూ బుధవారం పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఆర్డీవో ఆఫీస్ ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టులో చేతికి వచ్చిన వరి పైరు నీళ్లు లేక ఎండిపోతున్న ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సాగర్ ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా ఏపీకి నీళ్లు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయకట్టు రైతులకు నీటి కొరతను తీర్చడంలో విఫలమైందన్నారు. రైతులకు సరైన న్యాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ లు నూకల సరళ హనుమంత రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, లీడర్లు కుర్ర సేవ్యా నాయక్, అంగోతూ లలిత, హాతీరాం, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ, పాలుట్ల బాబయ్య తదితరులు ఉన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను వెంటనే చేపట్టాలి

**కార్పొరేటర్ లచ్చిరెడ్డి.**

**ఎల్బీనగర్,విశాలభారతి:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ 1 బాలాజీ అపార్ట్మెంట్ వద్ద తరచూ భూగర్భ డ్రైనేజ్ పొంగి ఇబ్బందికరంగా ఉందని డివిజన్ వాసులు జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి సమాచారం ఇవ్వడంతో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ను జలమండలి మేనేజర్ సిరివెన్నెల, భవ్య రెడ్డితో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చి రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, జలమండలి సూపర్వైజర్ జయసింహ తదితరులు పాల్గొన్నారు

# చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్**



**గరిడేపల్లి, విశాలభారతి:** చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి అబ్బిరెడ్డిగూడెం గ్రామ శివారులోని చాపల చెరువుని రైతులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీరు లేకుండా వెళ్ళిపోయి నేర్రలు వారడం వలన సుమారు నాలుగు గ్రామాలు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ఈ చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి సాగర్ ఎడమ కాల ద్వారా చెరువు నింపినట్లైతే అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం, సుభాష్ నగర్, లక్ష్మీపురం నాలుగు గ్రామాలకు తాగునీరుకి ఉపయోగపడుతుందన్నారు. దీనితోపాటు ఈ చెరువు కింద 165 ఎకరాల విస్తీర్ణం ఉన్నదని విస్తీర్ణం కూడా రెండు కార్లు పంట పండటానికి ఉపయోగపడేటట్టుగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చెరుకుని నింపడం వలన పశువులకి, వ్యవసాయానికి, పాటు ఇందులో చేపలు కూడా పెరగటానికి అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని త్వరలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరం వెంకటరెడ్డి, మల్లారెడ్డి నంద్యాల వెంకటరెడ్డి, నంద్యాల రామ్ రెడ్డి, అవీరబోయిన వీరయ్య, సంద్ర బాలయ్య, చల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవ సంబరాలు

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో ఏడ్చులపల్లి సెక్టార్ మురుమూరు అంగన్వాడి కేంద్రంలో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను 108,102,181 అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ రమాదేవి చెప్పడం జరిగింది.



# కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించండి

**ఎంపీడీఓ రామకృష్ణ**

**పినపాక, విశాలభారతి :** ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా వేసిన దృష్టిలో ఉంచుకోని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్కు టార్గెట్లను నిర్దేశించామన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో వేతనదారులకు విధిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా వేతనదారులకు పనులు చేయించాలన్నారు. ఏప్రిల్, మేలో నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో వుంచుకుని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వేతనదారులతో పనులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# టెండర్లు ప్రక్రియ పూర్తి చేయాలి

- **ప్రూనింగ్ పనులు చేపట్టాలి**
- **కట్టరేటు 5 రూపాయలు ఇవ్వాలి**
- **గిరిజనుల జీవనాదారం పై దెబ్బ కొడితే ఉద్యమం ఉధృతం చేస్తాం**



**కరకగూడెం, విశాలభారతి:** తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెర్ప సత్యం కొమరం కాంతారావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేసారు. అలా చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు ప్రారంభిస్తేనే ఆకు ఎక్కువ నాణ్యత ఉంటుందని లక్షలాది మంది ఆదివాసీలు, గిరిజనులు, పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా ఉపాధిని కల్పిస్తున్నదని అన్నారు.



# మహిళకు అరుదైన పురస్కారం

- **బ్యూటిషన్ రంగంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్న కొత్త శ్రీలత**
- **తన భర్త ప్రోత్సాహంతో బ్యూటిషన్ రంగంలో ముందుకు**

**మణుగూరు, విశాలభారతి :** పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం లో గల పి వి కాలనీ కి చెందిన స్టార్ బ్యూటీ పార్లర్ చైర్మన్ కొత్త శ్రీలత కి బెస్ట్ బ్యూటిషన్ నేషనల్ అవార్డు 2024 జాతీయ పురస్కారం దక్కింది. ఈ పురస్కారాన్నీ బహుజన సాహిత్య అకాడమీజాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తి విలువ ఆస్తులు సంపద కన్నా వ్యక్తిత్వ విలువ గొప్పదన్నారు. దేశ వ్యాప్తంగా అలాంటివారికి, ప్రత్యేకించి సమాజ శ్రేయస్సు, కార్మిక, సాహిత్యం కళలు, క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారినీ మరింత ప్రోత్సహించే దిశగా జాతీయస్థాయిలో పురస్కారాలు అందించే సంస్థగా తమ బహుజన సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిందని అలాంటి జాతీయ పురస్కారాన్ని బ్యూటిషన్ రంగంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్న కొత్త శ్రీలత కి బెస్ట్ బ్యూటిషన్ నేషనల్ అవార్డు 2024 ప్రకటించిన అవార్డును పెద్దలు ప్రముఖుల నడుమ అందుకోవటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రేమ్ రాజ్ సినిమా దర్శకులు, నల్ల రాధా కృష్ణ నేషనల్ ప్రెసిడెంట్, సింగరేణి జీ మ్ లలిత్ కుమార్, అనిత, డాక్టర్ మ్.లలిత, జిలకర రవి కుమార్, పజుబిన్ లనాజిత్ సింగ్, జంపన శ్రీనివాస్ గౌడ్, బడే వెంకటేశం, నిరుడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




**చిట్యాల, విశాలభారతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం వట్టిమర్తి, పెద్దకాపర్తి గ్రామంలో మహిళ సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, డా. స్రవంతి లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటే ఆహారం ఆరోగ్యం విద్య తప్పక అవసరమని ప్రతి మహిళ చదువుకొని స్వశక్తితో ఉపాధి అవకాశాలను పెంచుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆడపిల్లలను పురుషులతో సమానంగా చదివించాలని బాల్య వివాహాలు చేయకూడదని ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగరాణి, అంగన్వాడీ టీచర్లు ఇందిరా, అరుణ, సుజాత, గీత, కవిత,ఆశా వర్కర్ రజిత పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు మందులు పంపిణీ

**ఏల సుందర్ జన్మదినోత్సవ వేడుకలు**

**దేవరుప్పుల, విశాలభారతి;** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త సామాజిక సేవకులు బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ఫిబ్రవరి 11వ తేదీన తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సీతారాంపురం ప్రేమాసదనం అనాధ వృద్ధాశ్రమాలయంలో నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేసి అనాధ వృద్ధుల మధ్య తన జన్మదినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఆశ్రమంలో ఉంటున్న అనాధ వృద్ధులు మాకు ఆరోగ్యపరంగా బీపీ, కంటి సమస్యలు ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఏల సుందర్ కు తెలుపగా తన సొంత ఖర్చులతో ప్రతినెల మందులు పంపించేస్తానని తెలిపారు అందులో భాగంగానే నేడు ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ఏల సుందర్ మంజులత దంపతులు వృద్ధాశ్రమానికి వెళ్లి వృద్ధులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనాధ వృద్ధులు ఆ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రోడ్ల పనులకు శంకుస్థాపన

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా భద్రాచలం నియోజకవర్గం లో మంజూరైన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామాలలోని అంతరగత రోడ్ల నిర్మాణం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉదయం వీరయ్య సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఆ అభివృద్ధి పనులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు ముందుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.



# రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

**సిపిఐ, ఏఐటీయూసీ డిమాండ్**

**మణుగూరు, విశాలభారతి :** మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రద్దు చేసిన రైలు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలోనే సిపిఐ, ఏ ఐ టి యు సి అధినాయకత్వం రైల్వే ఉన్నతాధికారులను కల్వబోతున్నట్లు తెలిపారు. మణుగూరు నుండి నడిచే రైలు సర్వీసులను కరోనా కారణంతో రద్దు చేశారని తదుపరి దేశంలో అన్ని సర్వీసులను పునరుద్ధరించారని కానీ మణుగూరు నుండి రైలు సర్వీసులను పునరుద్ధరించలేదని అన్నారు . ప్రస్తుతం నడుస్తున్న మణుగూరు ట్రైన్ నిర్ణీత సమయానికి రైలు ప్రయాణికులు గమ్యస్థానం చేరేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. దీనివలన మహిళలు వృద్ధులు పిల్లలు ఆరోగ్య సమస్యలపై హైదరాబాద్ వెళ్లినవారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గోదావరిఖనిలో జరిగిన 16వ మహాసభలో సింగరేణి కార్మికుల సౌకర్యార్థం సింగరేణి ట్రైన్ మణుగూరు వరకు పొడిగించాలని తీర్మానం చేయడం జరిగిందని కావున రైల్వే అధికారులు సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సింగరేణి ట్రైన్ మరియు విజయవాడ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించాలని అన్నారు. ఉదయం పూట వచ్చే మణుగూరు ఎక్స్ప్రెస్ ని తిరిగి వేరొక ప్రాంతానికి వెళ్లి వచ్చేలా ప్రణాళిక రూపొందించారని కోరారు. సమావేశంలో ఎఐటియుసి సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్, ఆఫీస్ బేరర్స్, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
గురువారం,
07.03.2024
హైదరాబాద్





# డీలర్ల అక్రమాలను అరికట్టాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు చనగ అర్జున్ రావు అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన లైసెన్సులను అడ్డుపెట్టుకొని రేషన్ షాపులను బినామీలుగా ఏర్పడిన అగ్రకులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యాన్ని ప్రజలకు ఏమాత్రం అందివ్వట్లేదని ఆయన ఆరోపించారు ఇకనైనా అధికారులు స్పందించి రేషన్ షాపులపై దాడులు చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు రేషన్ షాపులు కేటాయించి ఇవ్వాలని అన్నారు అమాయకమైన గిరిజనులను అడ్డుపెట్టుకొని వారికి ఎంతో కొంత ఆశ చూపెట్టి లక్షల్లో దండుకుంటున్నారని ఈ సందర్భంగా దాసరి శేఖరు అన్నారు.

# ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం అవమానకరం

- తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం
- ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



**భద్రాచలం, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ను ఓడించిన నాయకులు వీరయ్య మెప్పుకోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వీరయ్య గెలిచి ఉంటే మంత్రి అయ్యేవాడని ఎవరేంటో వీరయ్యకి తెలుసునని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని ఆదివాసి దిష్టిబొమ్మ దగ్ధం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రజలు నాయకులు గమనించాలని ఇవాళ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం రేపు మన అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. దగ్ధం చేసిన కార్యక్రమంలో ఆదివాసీలు లేకపోవడం అధిపతి కులాల ధోరణి అద్దం పట్టినట్టు కనిపిస్తుందని ఆమె అన్నారు. ఆదివాసి ప్రాంతాన్ని ఆదివాసీలే పరిపాలించుకోవాలని కానీ ఆధిపత్య కులాల గుప్పెట్లో రాజకీయ చక్రం తిరుగుతుందని ఆది వాసులకు చిన్నాచితక పదవులు ఇచ్చి వెనుక భాగాన ఎక్కడో ఉంచుతున్నారని ముందు వరుసలో ఆధిపత్య కులాల అగ్ర నాయకుల పెత్తనం కనిపిస్తుందని ఆమె మండిపడ్డారు.



# పదోతరగతి విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేయొద్దు

**డోర్నకల్, విశాలభారతి:** 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు హాల్ టికెట్ పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు అని డోర్నకల్ పట్టణ కేంద్రం స్థానిక మసీద్ సెంటర్ లో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. ఫీజుల పేరుతో హాల్ టికెట్ ఇవ్వకుండా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మొత్తం ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తం అని విద్యార్థులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న పాఠశాలల పై, మరియు అధిక పీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై జిల్లా ఉన్నత విద్య అధికారులు చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ప్రవేట్ పాఠశాలలో 25% ఉచిత విద్యను అందించని పాఠశాలల పై, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా టెన్త్ పరీక్షలు పూర్తి అవ్వకముందే కొన్ని బడా ప్రైవేట్ కార్పొరేట్, కాలేజీలు అడ్మిషన్ల దందా నిర్వహిస్తున్నారని, ఇప్పటినుండే రంగంలోకి మార్కెటింగ్ టీమ్స్ ఏర్పాటు చేసుకొని మండలాల్లో తిరుగుతూ, ముందస్తు అడ్మిషన్ చేసుకుంటే రాయితీ ఇస్తామని పేరెంట్స్ ను మభ్య పెడుతున్నారనీ, ముందస్తు అడ్మిషన్లు చేయడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అటువంటి కాలేజీలోనూ గుర్తించి గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనింగ్ నాయకులు బానోత్ సింహాద్రి, మండల నాయకులు నరసింహ, రాజేష్, సందీప్, జోగేంద్ర, రాకేష్, చరణ్, రఘు, నవీన్, రంజిత్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

- జీవో 58,59 ను క్రమబద్ధీకరణ చేయట్లేదు
- సాగర్ ఎడమ కాల్వ రైతులకు సాగు నీరు ఇవ్వలేదు

**మిర్యాలగూడ , విశాలభారతి:** రాష్ట్రంలో ఇటీవల అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందని పేద ప్రజలకు మేలు చేసే జీవో 58,59 లను క్రమబద్ధీకరించడం లేదని బీఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ ఫీజుల తీరును నిరసిస్తూ బుధవారం పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఆర్డీవో ఆఫీస్ ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టులో చేతికి వచ్చిన వరి పైరు నీళ్లు లేక ఎండిపోతున్న ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సాగర్ ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా ఏపీకి నీళ్లు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయకట్టు రైతులకు నీటి కొరతను తీర్చడంలో విఫలమైందన్నారు. రైతులకు సరైన న్యాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ లు నూకల సరళ హనుమంత రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, లీడర్లు కుర్ర సేవ్యా నాయక్, అంగోతూ లలిత, హతీరాం, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ, పాలుట్ల బాబయ్య తదితరులు ఉన్నారు.





# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్ టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పాలకుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిండ్ల లక్ష్మణ్, కమ్మగాని రమేష్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, రాయపర్తి మండలం పానీష్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, రవి, భగ్యా, బిచ్యా, వేణు, రామచంద్రు, మైబు, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో కొత్త పాత నాయకులు అనే తేడా ఏమీ లేదని, అందరినీ సమానంగా చూసుకుంటామని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కమ్మగాని నాగయ్య, వెంకన్న పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరికలు




**తొర్రూర్, విశాలభారతి:** ఎర్రబెల్లి ప్రధాన అనుచరులైన మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, బిజ్జాల మాధవి అనిల్, యూత్ నాయకులు దొంగరి ఉపేందర్ అల్లం చిన్నకోటయ్య, లతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే యశస్విని రెడ్డినియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా వారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమన్నారు కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ పోటీ కాదని, కేవలం బిజెపి పార్టీనేకాంగ్రెస్ పార్టీకి పోటీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అని చూడకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని రాము, కాంగ్రెస్ నాయకులు విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు వేయలే.. గుంత పూడ్చలే

- గుంతలు తవ్వి, కంకర పోసి వదిలేసిన వైనం
- గాయాల పాలవుతున్న వాహనదారులు
- మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణ కేంద్రం లోని 11వ వార్డు పెద్ద చెరువు ప్రాంతం లో గత రెండు నెలల క్రితం సీసీ రోడ్లు వేసేందుకు రోడ్డు చదును చేసి కంకర పోసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. కంకర పోసి వదిలేసిన రోడ్ల పై వెళ్తున్న వాహన దారులు కింద పడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సీసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు. పెద్ద చెరువు దగ్గర సీసీ రోడ్డు కోసం చదును చేసే క్రమం లో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పోయింది. దాని మరమ్మతు కోసం గుంతను తీసి పూడ్చి వేయకుండా అలాగే వదిలేశారు. మరమ్మత్తు పనులు పూర్తి స్థాయి లో చేయకపోవడం తో నీరు లీక్ అవుతుంది. తిరిగి అవే నీరు ఇళ్లలోకి నల్లాల ద్వారా సరఫరా చేయడం తో కలుషితం అవుతున్నాయి. కలుషిత నీరు వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సీసీ రోడ్డు పనులు, మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్ కోసం గుంత తీసి రెండు నెలలు కావస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ విషయమై పలుమార్లు మునిసిపల్ సిబ్బందికి, పాలకవర్గానికి తెలియజేసిన ఎలాంటి స్పందన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఈ రోడ్డుకు మోక్షం లేనట్టేనా..?



**మోతె, విశాల భారతి:** మూడు దశాబ్దాలు గడిచినా ఈ రోడ్డుకు మోక్షం లేనట్లు కనబడుతున్నది. మండల పరిధిలోని రాఘవ పురం గ్రామం నుంచి మునగాల మండలం సీతా నాగారం గ్రామం కు వెళ్ళే మట్టి రోడ్డు కు సుమారు ముప్పది యేండ్లు గడుస్తున్నప్పటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని రెండు గ్రామాల ప్రజలు చర్చించు కొంటున్నారు రెండు గ్రామాల మద్యన సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం ఉండటం తో నిత్యం రాక పోకల కు ఇబ్బందులు పడుతున్నారని పలువురు తెలిపారు మండలం లోని వివిధ పార్టీల కు చెందిన మండల స్థాయి నాయకులు అధికారులు ఎందరో మారిన ఆ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి రాక పోకలకు అంతరాయం కలుగుతుందని ఇప్పటికే కంకర పరిచిన రోడ్డు వాహన దారులకు కచర రోడ్డు పై ప్రయాణం తో అవస్థలు పడుతున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యి పది సంత్సరాలపాటు ఏ ఒక్క అధికారి ప్రజా ప్రతినిధి చూపు ఆ రోడ్డు పై పడక పోవడం తో ప్రజల పైన ప్రజా అవసరాల పైన ఏమాత్రం శ్రద్ధ లేని తీరుకు అధికార్ల అవగాహన రాజకీయ నాయకులు తీరు ఈ రోడ్డు పరిస్థితి మనకు అర్థం అవుతుందని అన్నారు



# బిఆర్ఎస్ అధ్యక్షులుగా కుక్క బిక్షం

**మోతె, విశాలభారతి:** బిఆర్ యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గా కుక్క బిక్షం ను యూత్ అధ్యక్షులు గా పాల్వాయి శ్రీ శైలం యస్సీ సెల్ అధ్యక్షులు గా గట్టి గుండ్ల వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశం లో భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుదుని గ్రామ మాజీ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి సమక్షంలో పార్టీ సీనియర్ నాయకులైన కుక్క బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షులైన కుక్క బిక్షం మాట్లాడుతూ.. గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ను కలుపుకొని అధిష్టానం తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి తోటి నాయకులకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఉప్పమ్మ రామచంద్రు, సీనియర్ నాయకులు నల్లు ఉపేందర్ రెడ్డి, కొడకండ్ల నాగేశ్వర్ రెడ్డి, నల్లు మధుసూదన్ రెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మునగాల, విశాలభారతి:** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని బిక్కసాని వీరయ్య కాంతమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంను విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా తయారై వివిధ క్లాసులకు బోధించడం జరిగింది. తర్వాత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, ధనలక్ష్మి ఆయా చిన్నమ్మ, మధ్యాహ్న భోజన వర్కర్ భద్రమ్మ, విద్యార్ధిని విద్యార్దులు పాల్గొనడం జరిగింది.



# ప్రతి గడపకు అభివృద్ధి పథకాలు

పేదోడి పార్టీ కాంగ్రెస్ పార్టీ, విజయ్ నాయక్

**మరిపెడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్ అన్నారు. మరిపెడ మండలం బాల్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జరుపుల తండా, మరియు భూక్యా తండ నుండి జామ్లు తండ కు ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 5 లక్షల విధులు మంజూరు అయ్యాయి. ఇట్టి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను తండా నాయకులతో కలిసి విజయ్ నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో గిరిజన తండాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకోనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు అమలు చేసిన రిజర్వేషన్ ద్వారానే ఈరోజు గిరిజనులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య మంగ్యా, జరుపుల శ్రీను నాయక్, జరుపుల జితేందర్ నాయక్, భూక్య లక్ష్మణ్ నాయక్, మహేష్ నాయక్, పాపులాల్ నాయక్, సోమ నాయక్, కర్ణ నాయక్ అనిల్ నాయక్, రమేష్ నాయక్, పాల్గొన్నారు.

# జనజీవన స్రవంతిలో కలవండి

వెంకటాపురం సర్కిల్ సిఐ బండారు కుమార్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వాజేడు పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మావోయిస్ట్ లకు పునరావాసం కల్పించడానికి సంబంధించిన పోస్టర్ లను మావోయిస్ట్ లార మీ కుటుంబం ఎదురుచూస్తోంది. మీ ఊరు రమ్మంటుంది. మీ స్వేచ్ఛకు, అభివృద్ధికి భరోసా తెలంగాణ ప్రభుత్వం. కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడండి. అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోండి. మా వద్దకు వచ్చిన వెంటనే మీ ఇంటికి వెళ్లొచ్చు, మీ పునరావాసం తెలంగాణ ప్రభుత్వ హామీ.ప్రజలకు వివరిస్తూ అన్ని గ్రామాలలోను వేయడం అయినది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారు కుమార్, వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకి ఎమ్మెల్యే శంకుస్థాపన

మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లో పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4వ వార్డు లోని సిరి వెంచర్ , ఎన్.హెచ్ 65 పెట్రోల్ బంక్ నుండి బ్రిడ్జి వరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.25లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేస్తారని తెలిపారు.



## సేవలతో ప్రజల గుండెల్లో నిలవాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి:**ఏ ఉద్యోగం చేస్తున్నమన్నది ముఖ్యం కాదని, కిందిస్థాయి అయినా పైస్థాయి అయినా న్యాయబద్ధంగా చేసి ప్రజల గుండెల్లో నిలవాలని ఎంపీడీవో లంకెపల్లి భాస్కర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న భాస్కర్ ని బుధవారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ, పదోన్నతులు సర్వసాధారణమన్నారు. ఉద్యోగ బాధ్యతల్లో తమవంతుగా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని తెలిపారు. మండల నాయకులు, ప్రజలు ఎలాంటి కల్మషం లేని వారని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. శాఖపరమైన తెలియని ఎన్నో విషయాలు తెలిపేవారని, అందరినీ సమానం చేసే వారని ఈ సందర్భంగా సిబ్బంది గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్దె లక్ష్యంగా పని చేయాలి..

**చిగురుమామిడి, విశాల భారతి:**గ్రామాల అభివృద్దె లక్ష్యంగా ప్రతి ఒక్కరు పోటీ పడాలని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు పీచుపల్లి, బొమ్మనపల్లి గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని,గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడిలో 6లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులు, పీచుపల్లి లో 6లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులు, బొమ్మనపల్లిలో 18లక్షల సిసి రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించినట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈ రవి ప్రసాద్ తెలిపారు. తమ గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్,పంచాయతీరాజ్ శాఖ డిఈ రవి ప్రసాద్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, ముల్కనూర్ ఎంపిటిసి పెసరి జమున రాజేశం,ప్రత్యేక అధికారులు శ్రీనివాస్ రెడ్డి, వినయ్ సాయి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## భీమదేవరపల్లిలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా వాలిబాల్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించినట్లు యువ కేంద్రం వాలంటీర్ పత్తిరి లక్ష్మి, యూత్ క్లబ్ అధ్యక్షుడు శివాజీ తెలియజేశారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. విజేతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ప్రభాకర్, పి ఈ టి రాజేశ్వరి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



## వంద శాతం పన్ను వసూలు చేయాలి



**వనపర్తి, విశాల భారతి:**అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తించి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహించవద్దని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలలో బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రదేశాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్ సహా పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల కమిషనర్లు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

# పెన్నార్ పరిశ్రమలో బిఆర్ టియు జయకేతనం

- వరుసగా రెండోసారి అధ్యక్షునిగా రాంబాబు విజయం
- సిఐటియు, ఐఎన్ టియుసి కూటమిపై 59 ఓట్ల మెజారిటీతో గెలుపు



**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు డివిజన్ బండలగూడ పరిధిలోని పెన్నార్ పరిశ్రమలో నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టియు జయకేతనం ఎగరవేసింది. వరుసగా రెండుసార్లు గెలిచి కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంది. బుధవారం పరిశ్రమలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో.. మొత్తం 508 ఓట్లకు గాను 507 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండు ఓట్లు చెల్లక పోగా, బిఆర్టియు సంఘానికి 282 ఓట్లు, సిఐటియు ఐఎన్ టియుసి ఐక్య కూటమికి 223 ఓట్లు పోలయ్యాయి. 59 ఓట్ల మెజారిటీతో బిఆర్టియు ఘన విజయం సాధించింది. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో బిఆర్టియు తరపున సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ అధ్యక్షుడిగా పోటీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..40 సంవత్సరాలుగా పటాన్ చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కష్టసుఖాల్లో అండగా నిలిచామని తెలిపారు. గత పదిలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కార్మికులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. వరుసగా రెండుసార్లు బి ఆర్ టి యు యూనియన్ ను గెలిపించిన పెన్నార్ కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఆయన తెలిపారు.

**విజయోత్సవ ర్యాలీ..**

పెన్నార్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా బిఆర్టియు నాయకులు పరిశ్రమ గేటు వద్ద సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు, పరిశ్రమ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## యదేచ్ఛగా మొరం తవ్వకాలు

**అనుమతుల పేరిట అక్రమ వ్యాపారం**

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గంలో అక్రమ మోరం తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు తీసుకొని గుట్టలను గుల్ల చేస్తున్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మొరం తీయడానికి తాసిల్దార్ నుండి అనుమతి తీసుకొని సొంత భూమిలో మొరం తవ్వకాలు చేపడతామని యదేచ్ఛగా గుట్టలను కొల్లగొడుతున్నారు. నందిపేట్ మండలంలోని నిజామాబాద్ కు వెళ్లే దారిలో గల గుట్టను ప్రభుత్వ పనుల పేరిట అక్రమంగా అనుమతులు పొంది భవన సముదాయాలకు మొరంను విక్రయించారని మండలంలో ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ సిబ్బంది మరియు మైనింగ్ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అని అనుకుంటున్నారు.

**నంద్ కుమార్( నందిపేట్ తాసిల్దార్):**

మోరం తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. రైతు తనకున్న సొంత భూమిలో మోరాన్ని తవ్వుకోవాలి. పట్టాదారు పాస్ బుక్ లో ఉన్న సర్వే నెంబర్ ప్రకారం మోరం తీయాలి. అనుమతులు లేని చోట మొరం తీస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.



## దర్జీల నూతన అధ్యక్షునిగా వెంగళ లింబాద్రి

**ధర్పల్లి, విశాల భారతి:** దర్జీల నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా వెంగళ లింబాద్రి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా మార్కెట్లోకి రావడంతో దర్జీల జీవనోపాధి కోల్పోయి దర్జీల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు దర్జీల కోసం దర్జీల జీవనోపాధి కోసం ఎలాంటి సహాయం చేయలేదని ఆయన అన్నారు. ఇటీవలే నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం దర్జీల కుటుంబాలను ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పందించి తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దర్జీల కోసం ఒక కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వము దర్జీల పై ఉదారత చూపి వడ్డే లేని రుణాలు అందించి,దర్జీలకు పింఛన్లు అందివ్వాలని ఆయన కోరారు. నూతన కార్యవర్గ కమిటీలో అధ్యక్షులుగా వెంగళ లింబాద్రి, ఉపాధ్యక్షులుగా బైరి అనిల్, కార్యదర్శిగా ఎల్లారం భాస్కర్, కోశాధికారిగా కోటూరు శ్రీనివాస్, సలహాదారులుగా క్యాదరి శ్రీధర్, దాసరిగంగాధర్, తాళ్ల కృష్ణలు ఎన్నికయ్యారు.ఇందులోసుమారు 60 మంది దర్జీలుపాల్గొన్నారు



## పిడిఎస్ బియ్యం పట్టివేత

**చిట్యాల, విశాలభారతి:** మండలం వెలిమినేడు గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని TS05UB2783 నంబర్ గల ఆటోలో తరలిస్తుండగా సమాచారం అందుకున్న సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఆటోలో 5క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఆటో వ్యక్తిని విచారించగా తన పేరు శంకర్ గ్రామం బీబీనగర్ అని వెలిమినేడు గ్రామంలో బియ్యం కొనుగోలు చేసి కోళ్ల ఫారాలలో అమ్ముతున్నట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని ఈసీ యాక్ట్ క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని ఆర్ ఐ లింగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు, అమ్మకాలు చేస్తే చర్యలు తీసుకుంటామని రేషన్ కార్డు దారులు బియ్యాన్ని అమ్మితే వారి కార్డు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.



## ప్రజలను మభ్య పెట్టేందుకే ఎల్ఆర్ఎస్ తెరపైకి

**పలుస రమేష్ గౌడ్**

**వనపర్తి విశాల భారతి :**గతంలో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ స్కీములకు సంబంధించిన అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు వ్యతిరేకమని, ప్రజలను మభ్య పెట్టేందుకు మళ్లీ ఎల్ఆర్ఎస్ స్కీమ్ తో ప్రజలపై కుట్రలు పన్నుతున్నారని బి ఆర్ఎస్ పలుస రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బి ఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టర్ సమకృత భవనంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు, ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు వచ్చే ఆదాయ వనరుగా ఇటీవల ఎల్ఆర్ఎస్ పచ్చ జెండా ఊపారు. రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ప్లాట్లను రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటిశ్రీధర్, కోళ్ల వెంకటేష్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్స్ పాకనాటి కృష్ణ, పుట్టపాక మహేష్, నాగన్న యాదవ్,బాషా నాయక్,నాయకులు గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, ఉంగ్లమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ కాలనీ సమస్యలపై మెమోరాండం

- మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు
- వీరయ్యకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పిఎస్
- తోకల దుర్గాప్రసాద్ మాదిగ



భద్రాచలం, విశాలభారతి: ఏఎంసీ కాలనీలో డ్రైనేజీలు సప్తాలు సిసి రోడ్లు నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యకు ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు తోకల దుర్గాప్రసాద్ మాదిగ మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టిపిసిసి ఉపాధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు పొద్దెం వీరయ్య మాట్లాడుతూ.. ఏం సి కాలనీలో గత 25 సంవత్సరాలు నుండి సరైన డ్రైనేజీలు లేక మురుగు నీరు రహదారుల పైకి వచ్చి నడవడానికి వీలు లేకుండా కంపుతో వీధులన్నీ దుర్గంధంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని అలాగే వర్షాకాలం వస్తే వీధుల్లో నివసించేవారు అంటూ రోగాలతో జ్వరాలతో సతమతమవుతున్నారని తమ దృష్టికి తోకల దుర్గాప్రసాద్ మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు తీసుకు వచ్చారని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించేటట్లు చూస్తామని ప్రజలు అధైర్య పడవద్దని ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు తప్పని సరిగా ఉంటాయని ఆయన తెలిపారని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు.




## ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి రాజీనామా చేయాలి

**సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్**

**సూర్యాపేట, విశాలభారతి:** నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రెడ్డి కమ్యూనిటీ హాల్ కు రాసి ఇచ్చిన సూర్యాపేట శాసనసభ్యులు, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం కుడకుడ శివారు ప్రాంతం సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో పేదలు గత ఐదు సంవత్సరాల నుండి అనేకమార్లు గుడిసెలు వేసి,అప్పటి మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారికి, కలెక్టర్ గారికి అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు. 2022 అక్టోబర్లో పేదలు గుడిసెలు వేస్తే అప్పటి అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ ఎంక్వయిరీ పెట్టి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చూస్తే జగదీశ్వర్ రెడ్డి అనుచరులు మరియు కొంతమంది వామపక్ష నాయకులు కొంత మందిని పేదలు వేసిన గుడిసెల మీదికి పంపించి గొడవలు సృష్టించి మా కార్యకర్తల పైన, నాయకుల పైన దాడులు చేయించారని అన్నారు. ఇదే విషయమై మా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని కలిస్తే అది నాకు తెలియకుండా జరిగిందని, ఎట్టి పరిస్థితిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇచ్చిన హామీని మర్చిపోయి జగదీశ్వర్ రెడ్డి పేదల గుడిసెలు వేసిన భూమిని రెడ్డి కమ్యూనిటీ హాల్ కు కేటాయించడం తన అహంకారానికి నిదర్శనమని అన్నారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని తన అగ్రకుల అహంకారంతోటి తన సామాజిక వర్గం అయిన రెడ్డిలకు కేటాయించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. పేదలకు అన్యాయం చేసిన జగదీశ్ రెడ్డి తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో తను రాజీనామా చేసేంతవరకు ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ పెద్ద ఎత్తున పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన జరిగే పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్ , ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్, జిల్లా కమిటీ సభ్యులు చిత్తలూరు లింగయ్య, పుప్పాల అంజయ్య, పివైఎల్ జిల్లా నాయకులు మచ్చ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

**వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి**

**మంథని, విశాల భారతి:**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం నాబార్డ్ వారి సౌజన్యంతో మంథని మండలంలోని మండల సమైక్య ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్ హాజరై మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం బాగుపడుతుందని, అలాగే అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందంజలో ఉన్నారన్నారు. అలాగే నాబార్డ్ ద్వారా మహిళలకు కావలసిన ఆదాయ వనరులను సమకూర్చే కుటీర పరిశ్రమల శిక్షణ కార్యక్రమాలను అందించడం జరుగుతుందన్నారు.వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోని




,ఆర్థిక సాధికారత ద్వారా మహిళలు వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ గా వచ్చేసిన లాయర్ షబానాను, పి ఎస్ సి డాక్టర్ స్రవంతిని, ఏ పి ఎమ్ పద్మను, మహిళా సంఘాల వివోఏలను వారు చేసిన సేవలను కొనియాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు రేఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రజిత, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస ప్రతినిధులు రాజు, 65మంది శివ శక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






# ఎల్ఆర్ఎస్ ను ఉచితం చేయాలి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- ఎల్ఆర్ఎస్ తో 25 లక్షల మందికి నష్టం

**బాల్కొండ, విశాల భారతి:**కేసీఆర్ ను, బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతా అని అంటున్న సిఎం రేవంత్ రెడ్డినీ హామీలు అమలు చేయకుంటే ప్రజలే బొంద పెడతారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి అమలు చేసింది ఉచిత బస్సు ప్రయాణం ఒకటేనని, ఉచిత బస్సు ప్రయాణంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మూడు నెలలైనా రైతులకు ఇంకా రైతు బందు పడలేదని అన్నారు.ఇన్ని రోజులు ఓపికతో బరించాం,ఇక ఆట మొదలైంది, ప్రభుత్వ తప్పులపై వేట కూడా మొదలైందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ తో ప్రజల నుండి ఒక్కో ప్లాట్ పై లక్ష రూపాయల భారం మోపెందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. దీని వల్ల 25 లక్షల మందికి నష్టం జరుగుతదని అన్నారు. ఎల్ఆర్ఎస్ ను ఉచింతంగా వర్తింపజేసేవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



# చిన్నారెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ నాయకులు**

**వనపర్తి, విశాల భారతి :**ఇటీవల రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చిన్నారెడ్డి అతి కొద్ది రోజుల్లో మొదటిసారి జిల్లాకు రావడంతో కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గోపాల్పేట మండల మున్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల బుకేతో శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ డిజి స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**విద్యార్థులకు చదువుతోపాటు సృజనాత్మకతను పెంపొందించే ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్ డిజి స్కూల్ ఏజిఎం ఏవి రావు అన్నారు. వనస్థలిపురం లోని ఎస్ ఆర్ డి జి స్కూల్ లో విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను ప్రిన్సిపల్ బి. సమతా ఠాగూర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఫుడ్ ఫెస్టివల్ తో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**దొంత సుధాకర్**

**సైదాపూర్, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ద్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంత సుధాకర్ అన్నారు. మండలంలోని పెర్కపల్లి గ్రామంలో ఇ జి ఎస్ నిధులు రూ.10 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందాన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గూండారాపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు మండల కొమురయ్య, కేశవేణి రవీందర్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశానికి నాతరి స్వామి హాజరు

**మంచిర్యాల, విశాల భారతి:**నూతన గృహప్రవేశ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి హాజరయ్యారు. ఆయనతో పాటు తాండూర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఈసా, బెల్లంపల్లి నియోజకవర్గం చాకపల్లి ఎంపీటీసీ మునిమడుగుల మహేందర్, సోదరుడు రాహుల్ ప్రీతి హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి, జాడి మహేష్, సీనియర్ నాయకుడు దుర్గం గోపాల్, దూడ మహేష్, అజాం ఖాన్ మాజీ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, బామండ్లపల్లి భరత్ కుమార్, ఆగిడి అశోక్, దుర్గం మహేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి దేవాలయ 25వ వార్షికోత్సవం

**కొనసాగనున్న మూడురోజుల పండగ**

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలంలో గత కొన్ని సంవత్సరాల నుండి అద్వితీయంగా కన్నుల పండగగా జరుపుకునే పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ, కల్యాణ మహోత్సవం 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సిల్వర్ జూబ్లీ మహోస్తవం లోకి అడుగులు వేస్తు జాతరల కొనసాగే శ్రీ శ్రీ శ్రీ పెద్ది రాజు సహిత పెద్దమ్మ తల్లి దేవాలయ 25 వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవ ఆహ్వానానికి ముదిరాజ్ సంఘం నెంబర్ 1 పందెన వాడ కుల పెద్దలు మండల కార్యాలయంలోని రెవెన్యూ అధికారి బి.మాలతి, ధర్పల్లి పోలీస్ అధికారి ఎస్ వంశీకృష్ణ రెడ్డి ని పెద్దమ్మ తల్లి మహోత్సవానికి సదానంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మచ్చరఘురామ్, మచ్చ బుచ్చన్న, బోస్ల లక్ష్మీ నర్సయ్య, గడ్డం అశోక్, తప్ప గంగాధర్, ఆటో గంగాధర్, మచ్చ సుధాకర్, గంగ రాజ్యం, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలి

**ముఖ్య అతిథిగా చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్**

**బెల్లంపల్లి, విశాల భారతి:**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, ఐసిడిఎస్ సిడిపిఓ హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా వివరించారు. లింగ వివక్షత పై అవగాహన కల్పించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని మహిళా సమాజం అభివృద్ధి చెందుతూనే దేశ ప్రగతికి మేలు జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.





# సభ్యుల సహకారంతోనే సంఘం మరింత అభివృద్ధి

- పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా వేణు..
- ఉపాధ్యక్షుడిగా సంపత్ రెడ్డి ఎన్నిక

**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక మహాసభ కోహెడ సమితి అధ్యక్షుడు పిల్లి ప్రభాకర్ గౌడ్ సమక్షంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వార్షిక మహాసభలో సంఘం అధ్యక్షుడిగా కంది వేణు ఎనిమిదవ సారి, ఉపాధ్యక్షుడిగా కూతురు సంపత్ రెడ్డి మూడవసారి ఎన్నికైనట్లు సమితి అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులుగా మాడ శ్రీనివాస్, జితేందర్ సింగ్, గుల్ల సదయ్య, మర్రి బాలయ్యలు ఎన్నికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు పిల్లి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ సభ్యులందరికీ సహకారంతోనే పొదుపు సంఘం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కంది వేణు,ఉపాధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డిలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను మరోసారి ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు లింగారెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు గోవర్ధన్ రెడ్డి, మల్లయ్య, సంఘం ఘనకులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,సంఘం డైరెక్టర్లు పోతరవేణి రాజయ్య, మర్రి ఒదయ్య,బోయిని సతీష్, వంగ మల్లేశం,ఇనుగాల సంపత్ రెడ్డి,బత్తిని సురేందర్ గౌడ్ తో పాటు సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా అదనపు కలెక్టర్**

**వనపర్తి, విశాల భారతి:**పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో గతేడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అంతేకాకుండా, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆంగ్లం, హిందీ, గణితంపై విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఏఎస్సీడీవో మల్లేషం, సూపరింటెండెంట్, హెడబ్ల్యూవోలు, ట్యూటర్లు పాల్గొన్నారు.



# రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభించిన కలెక్టర్

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి రైతు వేదికలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం రైతు నేస్తం, రైతు వేదిక వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానం కార్యక్రమం ప్రారంభోత్సవానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సదర్భంగా ఆయనకు టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి , ఎంపీపీ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కన్నాల రైతు వేదికలో నూతనంగా ఏర్పాటు చేసిన టెలివిజన్ ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన రైతులందరికీ చూపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి వారంలో రెండు రోజులు రైతులకు రైతు వేదికలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని దీని ద్వారా రైతులకు శాస్త్రవేత్తలకు వ్యవసాయ అధికారులకు సమన్వయ లోపం లేకుండా వారికి వచ్చే కష్టనష్టాలను వ్యవసాయ పంట దిగుబడికి



సూచనలను సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని, దీని ద్వారా రైతులందరికి పంట దిగుబడి పెరుగుతుందని, అదేవిధంగా అతి తొందరలో రైతులందరికీ పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బెల్లంపల్లి మండల రైతులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.



# భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను వెంటనే చేపట్టాలి

**కార్పొరేటర్ లచ్చిరెడ్డి.**

**ఎల్బీనగర్,విశాలభారతి:**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ 1 బాలాజీ అపార్ట్మెంట్ వద్ద తరచూ భూగర్భ డ్రైనేజ్ పొంగి ఇబ్బందికరంగా ఉందని డివిజన్ వాసులు జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి సమాచారం ఇవ్వడంతో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ను జలమండలి మేనేజర్ సిరివెన్నెల, భవ్య రెడ్డితో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చి రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, జలమండలి సూపర్వైజర్ జయసింహ తదితరులు పాల్గొన్నారు



# కష్టాలను తీర్చిన అధికారి

- మా గ్రామాలను వచ్చి చూసిన అధికారి ఆయనే
- ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం
- ఎంపీవోను కలిసిన 9 వలస ఆదివాసి గ్రామాల ప్రజలు

**పినపాక, విశాలభారతి :** ఇంతవరకు వలస ఆదివాసి గ్రామాలను చూసిన అధికారి లేడని, కానీ ప్రస్తుతం పినపాక మండలానికి వచ్చిన ఎంపీఓ వెంకటేశ్వర రావు సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చారని, గతంలో తాగునీటి కోసం అనేక సమస్యలు పడ్డామని పినపాక మండలంలోని తొమ్మిది ఆదివాసి వలస గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పినపాక మండలం సుందరయ్య నగర్ గ్రామంలో తాగు నీటి సమస్యను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చి వెంటనే స్పందించి సాయంత్రం వరకు అక్కడే ఉండి పనిచేసే తమ గ్రామానికి తాగునీరు అందించారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ అన్నారు. ఆ నమ్మకంతోనే 9 గ్రామాల వలస ఆదివాసి ప్రజలం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పినపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి సమస్యలు తెలిపామన్నారు. ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం అవుతాయని తెలియజేశారు. ఇంతకాలం తమ కష్టాలు విన్నవారు కానీ తీర్చిన వారు కానీ లేరన్నారు. ఎంపీఓ వచ్చిన అనతి కాలంలోనే సార్ కు చెబితే సమస్య తీరుతుంది అనే నమ్మకం మండలంలో కలిగిందన్నారు. వారి సమస్యలు విన్న ఎంపీఓ వెంకటేశ్వరరావు స్పందిస్తూ వెంటనే గ్రామాలను సందర్శిస్తానని వారికి తెలియజేశారు.



# డీఎస్పీకి సన్మానం

**సూర్యాపేట, విశాలభారతి**: విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, నల్గొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా కార్యవర్గం సూర్యాపేట డిఎస్పి డి.రవికుమార్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువా, బొకెతో సత్కరించి విద్యుత్ బిసి డైరీ క్యాలెండర్ బహుకరించడం జరిగినది. ఈ సందర్బంగా డిఎస్పి రవికుమార్ మాట్లాడుతూ కరెంట్ ఉద్యోగుల ప్రాణాలకు తెగించి 24 గంటలు డ్యూటీలో ఉంటూ కరెంటు ఇస్తున్నందున మీరు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వినియోగదారులకు కరెంటు పోతే వెంటనే ప్రాబ్లం సాల్వ్ చేసే విధంగా అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెల్ఫోన్ వాడటంలో కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలు చాలా జరుగుతున్నందున, వాటికి గురికావద్దని మోసపూరితమైన కాల్స్ గాని ఫేస్ బుక్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. యువత గంజాయికి దుర్వాలవాట్లకు దూరంగా ఉండాలని, విద్య తోటే ఏదైనా సాధించగలమని, విద్యతో మంచి భవిష్యత్తు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడే శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, వంగర కృష్ణారావు సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు, మునగాల వెంకటేశ్వర్లు సూర్యాపేట డివిజన్ కార్యదర్శి , టి.పిచ్చయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు, బెల్లంకొండ భరత్‌కుమార్ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**శంకర్ పల్లి, విశాలభారతి:** దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం DI, పోలీసు సిబ్బందితో కలిసి RTC బస్టాండ్ ఆవరణలో సైబర్ నేరాలు, దొంగతనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రద్దీ ఉండే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఐ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సంతబజార్ లో విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని డిఐ తెలియజేశారు.




# గణపతి పూజతో కీసర గుట్ట బ్రహ్మోత్సవాలు

- అంకురార్పణ చేసిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.

**విశాల భారతి,కీసర :** కీసర గుట్ట గర్భాలయంలోని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు మల్లారెడ్డి నిర్వహించారు. అనంతరం గణపతి పూజతో కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసిన మల్లారెడ్డి,ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ.ఈ సంధర్బంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశారు అని అన్నారు.నగరానికి దగ్గరగా ఉండడంతో సుమారు నాలుగు లక్షల మంది భక్తులు మహా శివరాత్రి రోజున రానున్నారు అని అన్నారు. వారి కోసం మూడు ప్రత్యేక ధర్మ దర్శనాల క్యు లైన్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున క్యు లైన్లో మంచి నీళ్లు కూడా ఏర్పాటు చేయనున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ,ఆలయ ఈ ఓ నరేందర్ రెడీ,సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడీ,ఎంపిటిసి నారాయణ శర్మ,ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు, రాంపాల్లి దయరా మాజీ ఇంఛార్జి సర్పంచ్ కందాడి శ్రీకాంత్ రెడ్డి,బి అర్ ఎస్ నాయకులు అనాబోయిన జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్యారెంటీ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్

**విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి.**



**విశాల భారతి,మేడ్చల్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా కలెక్టర్ లతో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ ఎ ఎం రిజ్వి రివ్యు నిర్వహించారు. ప్రజాపాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు,సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సాఫ్ట్ వేర్ పని తీరు పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు.అర్హులైన లబ్ధిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని తెలిపారు.ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన లో భాగంగా గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాల ఆన్లైన్ ప్రక్రియలో ఏవైనా లోపాలు ఉంటె వాటిని సవరించి అర్హులకు లబ్ది చేకూర్చాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ గృహలక్ష్మి,మహాలక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా సరి చేసి అర్హులకు లబ్ది చేకూర్చాలని మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలను ఆదేశించారు.ఇదివరకే ఏర్పాటు చేసిన ప్రజా పాలనా సేవ కేంద్రాల వద్దనే ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు.ఆన్లైన్ లో అభ్యర్థి ఆధార్ నంబర్,కరెంట్ బిల్ యు ఎస్ సి నెంబర్,గ్యాస్ కనెక్షన్ కస్టమర్ ఐ డి,కన్స్యూమర్ ఐ డి లను క్రాస్ చెక్ చేసి సవరించి కరెక్షన్ లను రిజిస్టర్ నందు తప్పని సరిగా నమోదు చేయాలన్నారు.దరఖాస్తు దారులు అధిక సంఖ్యలో ఉన్న చోట ఎండ తీవ్రంగా ఉన్నందున త్రాగునీరు,షామియానాలు వేసి నీడ ఉండేలా చూడాలన్నారు.బోడుప్పల్,నిజాంపెట్,వహార్ నగర్ లలో అధిక సంఖ్యలో దరఖాస్తు దారులు ఉంటారని అవసరమైతే 2 లేదా 3 కంప్యూటర్లను,ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.రద్దీగా ఉన్న చోట ఎంపిడిఓలు,మున్సిపల్ కమిషనర్లు దగ్గరుండి పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యన్,జిల్లా అధికారులు,ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి:** గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని మండల ఎంపీపీ జక్కుల అనిత సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోరు మోటార్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి అవగాహన కల్పించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఈ నెల 9న కండ్లకోయకు సీఎం

**విశాలభారతి,మేడ్చల్** : ఈ నెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కండ్లకోయలో ఐటీ టవర్ కు కేటాయించిన స్థలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్వాక్రా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నందున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అడిషనల్ కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి స్థాలనీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు

# 300 వందల ఆర్టీసి బస్సులు

**మేడ్చల్ , విశాలభారతి:** కీసర గుట్ట బస్ స్టాండ్ లో ఆర్టీసి బస్సులకు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( గ్రేటర్ హైదరాబాద్ జోన్) వి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. అనంతరం కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో కీసర గుట్టలో బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆర్టీసి క్యాంప్ ను రిబ్బన్ కట్ చేసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 6 నుండి 11 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు కీసర గుట్ట నుండి వివిధ ప్రాంతాలకు నేటి నుండి 300 వందల ఆర్టీసి బస్సులు నడపనున్నము అని తెలిపారు. రాష్ట్రంలో మహా లక్ష్మి పథకం నడుస్తున్న నేపధ్యంలో మహిళలు చాలా వరకు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్నారు కావున సికింద్రాబాద్,అమ్మగూడా,వెంకటాపూర్,ఉప్పల్,ఘట్కేసర్ నుండి భక్తుల సౌకర్యార్థం కీసర గుట్టకు ప్రత్యేకంగా బస్సులు నడుస్తాయి అని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఆర్టీసి బస్సులో ప్రయాణం చేసి సురక్షంగా గమ్యానికి చేరుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖాన్,డిప్యూటీ ఆర్.ఎం(ఓ)/ GHZ శ్రీనివాస్,డిప్యూటీ ఆర్ఎం (ఓ) సికింద్రాబాద్ భీమ్ రెడ్డి,డిపో మేనేజర్లు శ్రీనివాస్,కవిత,రామ్మోహన్, భవభూతి మరియు సూపర్వైజర్స్ చినింగనీ ఆనంద్ రావు,గాజుల శ్రీనివాస్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళ మణులతో ముఖాముఖి

**మణుగూరు, విశాలభారతి** : మహిళలందరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చెందాలని పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ లో నరీ శక్తి వందన్ సభలో మహిళల గురించి దూర దృశ్య దూరవాణి ద్వారా మహిళా గ్రూపులతో మహిళ మణులతో ముఖాముఖి సభ బుధవారం నాడు మండలంలోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపాల సీతారామరాజు,పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళా శక్తిని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని నరేంద్ర మోడీ కలను మహిళలందరూ సహకారం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మణుగూరు పట్టణ మండల అధ్యక్షులు లింగంపల్లి రమేష్, కుంజ రామకృష్ణ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రోజు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి

# దేవాలయ 12వ వార్షిక బ్రహ్మోత్సవం

**శంకర్పల్లి, విశాలభారతి**: శంకర్పల్లి మండల పరిధి రావులపల్లి కలాన్ లో గల మార్కండేయ స్వామి దేవాలయంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు ఘనంగా జరిగాయి. స్వామివారికి ఉదయం పుణ్యవచనం అఖండ దీపారాధన గణపతి పూజ నవగ్రహ పూజ మరియు గణపతి హోమం నిర్వహించారు తదుపరి రుద్రాభిషేకం అలంకరణ తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రావులపల్లి పద్మశాలి సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన పెద్దలకు శాలువాలు కప్పి సన్మానించారు



# గంజాయి మొక్కల సాగు

- రైతు అరెస్ట్

**శంకర్‌పల్లి, విశాలభారతి:** సైబరాబాద్ ఎస్ఓటి రాజేంద్రనగర్ పోలీసుల బృందం బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామంలో దాడులు నిర్వహించారు. సుధీర్ (50) అనే రైతు తన వ్యవసాయ భూమిలో వందల సంఖ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.





# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- రాచకొండ సిపి

**యాదగిరిగుట్ట, విశాలభారతి**: పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్ ని సిపి తరుణ్ జోషి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీపీ పోలీసు స్టేషన్ల పరిసరాలను సందర్శించి పోలీసు స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై నిశితంగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ రికార్డులని పరిశీలించారు. ఫంక్షనల్ వర్టీకల్స్ వారీగా సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా సిపి మాట్లాడుతూ సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం చేస్తున్న సూచనలను పాటించాలని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో యాదాద్రి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎసిపి పి.రమేష్ కుమార్, సిఐ ఎం.రమేష్, ఎస్సై లు, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

- ఎంపీడీవో ఇమామ్

**నడిగూడెం, విశాలభారతి**: వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ అధికారులను కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నీటి ఎద్దడి పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల ఎండలు బాగా పెరగడంతో ప్రధాన జలాశయాల్లో కనీసం నీటి లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు సరఫరా చేయాలని, అవసరం ఉన్న చోట రూరల్ వాటర్ స్కీం కింద రైతుల వద్ద నుంచి బోర్లను అద్దెకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని , ఆర్డబ్ల్యూస్ ఏ.ఈ, మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ, స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# దుబాయ్‌లో గ్రాండ్‌గా గామా అవార్డ్స్






దుబాయ్‌లో ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స్ 4th ఎడిషన్ అంగరంగ వైభవంగా జరిగింది. మార్చి 3న దుబాయ్ లోని జబిల్ పార్క్ లో ప్రెస్టీజియస్ గా ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డ్స్ వేడుకను ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ సారథ్యంలో గామా అవార్డ్స్ చైర్మన్ కేసరి త్రిమూర్తులు గారు గ్రాండ్ గా ఈ వేడుకను నిర్వహించారు. టాలీవుడ్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అవార్డ్స్ వేడుకలో2021, 2022, 2023 లో విడుదలైన చిత్రాలనుంచి - బెస్ట్ యాక్టర్(మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్ సెలబ్రిటీ సింగర్, వంటి 42 కేటగిరీలకు అవార్డ్స్ అందజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి హీరోలు మంచు మనోజ్, ఉత్తమ నటులుగా ఎంపికైన.. నిఖిల్ సిద్ధార్థ, సందీప్ కిషన్, తేజ సజ్జ, ఆనంద్ దేవరకొండ, హీరోయిన్లు డింపుల్ హయతి, దక్ష నగార్కర్, ఆషిక రంగనాథ్, నేహా శెట్టి, ఫరియ అబ్దుల్లా గామా అవార్డులు అందుకోవడమే కాకుండా అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.



# మేడం జబర్దస్త్ క్లిక్స్

జబర్దస్త్ కామెడీ షో కి యాంకర్ గా చేయడం ద్వారా హీరోయిన్స్ రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న అనసూయ సినిమాల్లో హీరోయిన్స్ కి తగ్గకుండా పలు పాత్రల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో హీరోయిన్ స్థాయి పాత్రలు దక్కించుకుని మరీ కెరీర్ లో దూసుకు పోతుంది. ఈ మధ్య కాలంలో బుల్లి తెరకు దూరం అయ్యి పూర్తిగా వెండి తెరపై దృష్టి పెట్టింది. ఆ మధ్య రంగస్థలం ఆ తర్వాత పుష్ప సినిమాల్లో అనసూయ నటనకు విమర్శకులు సైతం ఫిదా అయ్యారు. ఐటం సాంగ్స్ కూడా చేసి మంచి పేరు దక్కించుకున్న అనసూయ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. జబర్దస్త్ నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా సోషల్ మీడియా లో రెగ్యులర్ గా అందమైన ఫోటోలతో వైరల్ అవుతున్న అనసూయ తాజా చీర కట్టు ఫోటోలతో మేడం సర్ మేడం అంతే అనే బన్నీ డైలాగ్ గుర్తుకు తెచ్చే విధంగా చాలా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది, ఇద్దరు పిల్లలకు తల్లి అయినా కూడా అనసూయ నటిగా బిజీగా ఉంది. అంతే కాకుండా ఆమె అందంతో హీరోయిన్స్ కు పోటీ



# 'గామి' టీమ్‌పై
## రాజమౌళి ప్రశంసలు



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి' మార్చి 8 న మహా శివరాత్రి నాడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకొని హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. పలువురు సెలబ్రిటీల నుంచి ప్రోత్సాహకరమైన మాటలు కూడా సినిమాకి గొప్పగా హెల్ప్ అయ్యాయి. ఈ చిత్రానికి విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించగా, వి సెల్యులాయిడ్ సమర్పిస్తున్నారు. తాజాగా 'ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమా' ఎస్ఎస్ రాజమౌళి గామి టీమ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. "అసాధ్యమైన కలని సాకారం చేయాలంటే అహర్నిశలు కష్టపడాలని నిర్మాత కార్తీక్ , దర్శకుడు విద్యాధర్ నన్ను కలుసుకుని, అద్భుతమైన విజువల్స్ సాధించడంలో వారి 4 సంవత్సరాల కృషి గురించి మాట్లాడినప్పుడు అనిపించింది. మార్చి 8న విడుదల కానున్న #గామి టీమ్ మొత్తానికి శుభాకాంక్షలు" అంటూ ఇన్‌స్టాగ్రామ్ లో పేర్కొన్నారు రాజమౌళి. రాజమౌళి హృదయపూర్వక అభినందనపై ఆనందం వ్యక్తం చేసిన విశ్వక్ సేన్, దర్శకధీరుడికి ధన్యవాదాలు తెలిపారు. "ఇది గాడ్ మ్యాన్ రాజమౌళి గారి నుంచి వచ్చింది. చాలా థాంక్స్ సర్''అని కృతజ్ఞతలు తెలిపారు విశ్వక్.

# శర్వానంద్ బర్త్ డే స్పెషల్ న్యూ మూవీ అనౌన్స్ మెంట్స్



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ తన 35వ చిత్రం టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో చేస్తున్నారు. టీజీ విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో అలరించనున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత కాగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు టైటిల్, ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఏడిద రాజా ఈ చిత్రానికి అసోసియేట్ నిర్మాత. ఈ చిత్రానికి 'మనమే' అనే ఆహ్లాదకరమైన టైటిల్ లాక్ చేశారు, టైటిల్ లో పూర్తి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. పోస్టర్‌లో శర్వానంద్, చిన్నారి విక్రమ్ ఆదిత్య, ఎత్తైన భవనం పైకప్పుపై చేతిలో పెయింట్ రోలర్‌లతో నిలబడి ఉన్నారు. బాబు వరల్డ్ గమనిస్తుండగా, శర్వా అతని వైపు చూస్తున్నాడు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా చూడవచ్చు. శర్వా స్వెట్ షర్ట్, ట్రాక్ ప్యాంట్‌లో చాలా ఎలిగెంట్ గా కనిపిస్తున్నాడు.

### ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ #శర్వా37 అనౌన్స్ మెంట్

హీరో శర్వానంద్ కొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ కి సైన్ అప్ చేస్తున్నారు. తన 35వ చిత్రం 'మనమే' విడుదలకు సిద్ధమౌతుండగా, నెక్స్ట్ తన 36వ సినిమా చేయనున్నారు. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా #శర్వా37 అనౌన్స్ చేశారు. తన గత సినిమా సామజవరగమనతో సెన్సేషనల్ హిట్ అందించిన డైరెక్టర్ రామ్ అబ్బరాజు #శర్వా37కి దర్శకత్వం వహిస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో శర్వానంద్ పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్, స్టైలిష్ అవతార్‌లో కనిపించారు. పోస్టర్‌లో సీరియస్‌గా చూస్తున్నారు. #శర్వా37 జాయ్ ఫుల్ హిలేరియస్ రైడ్ గా ఉండబోతుంది. పోస్టర్ ని క్యారికేచర్ గా డిజైన్ చేశారు. హిలేరియస్ రైటింగ్ కి పేరుపొందిన రామ్ అబ్బరాజు, శర్వానంద్‌ను హ్యూమరస్ క్యారెక్టర్ లో చూపించబోతున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణుల ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమాటోగ్రఫర్ గా పని చేస్తున్నారు. భాను బోగవరపు కథ అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ రాస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. అజయ్ సుంకర సహ నిర్మాత కాగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

### శర్వానంద్ యూవీ క్రియేషన్స్ కొలాబ్రేషన్

ప్రస్తుతం తన 35వ చిత్రం 'మనమే' చేస్తున్న హీరో శర్వానంద్, నెక్స్ట్ యువి క్రియేషన్స్ నిర్మించబోతున్న ఎక్సయిటింగ్ ఫిల్మ్ కోసం సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'లూజర్' ఫేమ్ దర్శకుడు అభిలాష్ కంకరతో జతకట్టనున్నారు. అభిలాష్ కంకర 'మా నాన్న సూపర్‌హీరో' తో డెబ్యు చేస్తున్నారు. #శర్వా36 అతని సెకండ్ డైరెక్షన్ వెంచర్. విక్రమ్ సమర్పణలో వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. రన్ రాజా రన్, ఎక్స్‌ప్రెస్ రాజా, మహానుభావుడు..మూడు పెద్ద బ్లాక్‌బస్టర్‌లను అందించిన శర్వానంద్‌కి యూవీ క్రియేషన్స్ లక్కీస్ట్ ప్రొడక్షన్ హౌస్. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ఈ కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు. పోస్టర్ డస్టీ రోడ్ పై రేసులో బైక్ రైడర్‌లను చూపిస్తోంది. రేసులో తన ప్రత్యర్థులను అధిగమించేందుకు ఎత్తుగా ఎగురుతున్న రైడర్ జాకెట్ పై S 36ని మనం చూడవచ్చు. పోస్టర్ సూచించినట్లుగా, ఇది స్పోర్ట్స్ బేస్డ్ మూవీగా ఉండబోతోంది, ఇందులో హీరో బైక్ రైడర్‌గా కనిపిస్తారు. సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి చిత్ర సమర్పకులు విక్రమ్, హీరో హీరోయిన్స్ పై క్లాప్ కొట్టారు. హీరో శర్వానంద్, దర్శకుడికి స్క్రిప్ట్ అందించారు.



# తమన్నా హారర్ సీక్వెల్..

2022లో పెద్దగా అంచనాలు లేకుండా వచ్చిన "ఒదెల రైల్వే స్టేషన్" సినిమా టాక్ అందుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా "ఒదెలా 2" సినిమా రాబోతోంది. ఇటీవల అఫీషియల్ గా సెట్స్ పైకి వచ్చిన ఈ సినిమాలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తోంది. ఎంతో హడావుడిగా మొదలైన ఈ ప్రాజెక్టు పై దర్శక నిర్మాతలు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు తెలిపారు. అయితే మొదటి భాగాన్ని నిర్మించిన నిర్మాత సీక్వెల్ ప్రాజెక్టు లో లేకపోవడం కొంత హాట్ టాపిక్ గా మారింది. ఏదో గొడవ జరిగి ఉంటుంది అనే రేంజ్ లో కొన్ని కామెంట్స్ కూడా వచ్చాయి. అయితే ఈ విషయంలో మొత్తానికి ఒక క్లారిటీ వచ్చేసింది. దర్శకుడు సంపత్ నంది ఈ మూవీకి నిర్మాతగా మరియు దర్శకత్వ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్నప్పటికీ, మొదటి సినిమా నిర్మాత కెకె రాధామోహన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎందుకు నిర్మించడం లేదని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. దానికి నిర్మాత ఈ విధంగా సమాధానం ఇచ్చారు. కెకె రాధా మోహన్ నిర్మించిన "భీమ" సినిమా ఈ వారం విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నేను ఎప్పుడూ సంవత్సరానికి ఒక సినిమానే నిర్మించాలి అనే ఆలోచనతో ఉన్నాను. ఇప్పుడు గోపీచంద్ నటించిన భీమా విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే ఆయుష్ శర్మతో కలిసి హిందీ చిత్రం రుస్లాన్ నిర్మాణ దశకు చేరుకుంది. అదే సమయంలో మేము ఏప్రిల్ నుండి బెల్లంకొండ శ్రీనివాస్ నెక్స్ట్ చిత్రాన్ని స్టార్ట్ చేయబోతున్నాం. ఈ సినిమాలకు సంబంధించిన ప్రొడక్షన్ వ్యవహారాలలో అలాగే రిలీజ్ విషయంలో నేను బిజీగా ఉండడంతో దర్శకుడు సంపత్ నంది మరో నిర్మాతతో వెళ్లాలని భావించాడు" అని రాధామోహన్ అన్నారు. అలాగే, సంపత్ నంది స్క్రిప్ట్ రాసుకున్నప్పడల్లా తననే సంపాదిస్తారని నేను ఏదో ఒకటి చెబితే కానీ అతను ఇతర నిర్మాతల వద్దకు వెళ్లడని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం రాధా మోహన్ భీమా సినిమాను గ్రాండ్ గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. ఏ హరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో గోపీచంద్ రెండు విభిన్నమైన పాత్రలలో కనిపించబోతున్నాడు. ఇక పోలీస్ ఆఫీసర్ గా కూడా కనిపిస్తున్న గోపి ఈసారి భీమా కథలో ఫాంటసీ ఎలిమెంట్స్ కూడా హైలెట్ కాబోతున్నాడు. మరి ఈ సినిమా అతనికీ ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

# 8న వస్తున్న బుల్లెట్



శ్రీ బండి సదానంద్ & మెమరీ మేకర్స్ సోమిసెట్టి హరికృష్ణ సమర్పించు, తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం బుల్లెట్. చౌడప్ప దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్ ,మనీషా దేవ్, జీవ ,విజయ రంగరాజు ,సంధ్య శ్రీ, నర్సింగ్ యాదవ్, జబర్దస్త్ అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెగా ప్రొడ్యూసర్ ఏ.ఎం రత్నం, దర్శకులు వి సముద్ర ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏ.ఎం రత్నం మాట్లాడుతూ.."ఈ సినిమా టైటిల్ కి తగ్గట్టే ఆరడుగుల బుల్లెట్టును ఇందులో హీరోగా సెలెక్ట్ చేశారు. ప్రతి సినిమాకు ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఇంపార్టెంట్. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికీ మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నా" అని అన్నారు. దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ.."మార్చి 8న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్ర దర్శకుడు చౌడప్ప గారు నాకు మంచి మిత్రుడు. మేమిద్దరం కలిసి గతంలో ఎన్నో చిత్రాలకు పని చేశాం. ఈ సినిమా కోసం చాలా ప్యాషన్ తో వర్క్ చేశారు. ఈ సినిమాతో హీరో రవి వర్మ పెద్ద హీరో అవుతాడని ఆశిస్తున్నా" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీచక్ర ఎండి శ్రీ హరినాథ్ గారు సినిమా విజయం సాధించాలని కోరుతూ చిత్ర యూనిట్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.